




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 4 మే 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 46 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## బియ్యం అమ్ముకుంటే రేషన్‌కార్డు రద్దు



# వాణిజ్యం బంద్

**పాక్ నుంచి అన్నిరకాల దిగుమతులపై భారత్ నిషేధం**
**ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులన్నింటికీ వర్తిస్తుందని స్పష్టీకరణ**
**కొరియర్లు, పార్సిల్ సేవలు కూడా పూర్తిగా నిలిపివేత**
**పాక్ నౌకలేవీ భారత పోర్టుల్లోకి రాకుండా నిషేధం**
**భారత్ నుంచి దిగుమతులను ఇప్పటికే నిలిపేసిన పాక్**
**ఇరు దేశాల మధ్య రూ.80 వేల కోట్లకుపైనే వాణిజ్యం**






న్యూఢిల్లీ, మే 3: పహల్గాం ఉగ్రదాడి, అనంతర పరిణామాల నేపథ్యంలో పాకిస్థాన్ నుంచి అన్నిరకాల దిగుమతులను నిలిపివేస్తున్నట్టు భారత్ ప్రకటించింది. పాక్‌లో తయారైన, పాక్ నుంచి వచ్చే ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులు ఏవైనా సరే ఈ నిషేధం వర్తిస్తుందని శనివారం స్పష్టం చేసింది. అంతేకాదు ఆ దేశం నుంచి వచ్చే కొరియర్లు, పార్సిళ్లు వంటివాటిని కూడా పూర్తిగా నిలిపివేస్తున్నట్టు తెలిపింది. మరోవైపు భారత్‌లోని అన్ని నౌకాశ్రయాల్లోకి పాక్‌కు చెందిన, పాక్ జెండా ఉన్న ఎలాంటి నౌకలు ప్రవేశించకూడదంటూ నిషేధం విధించింది. ఇదే సమయంలో భారత నౌకలేవీ కూడా పాకిస్థాన్ పోర్టులకు వెళ్లవద్దని సూచించింది. "ప్రత్యక్షంగా, పరోక్షంగా పాకిస్థాన్‌లో ఉత్పత్తి అయిన, ఆ దేశం నుంచి ఎగుమతి చేసే అన్నిరకాల ఉత్పత్తులపై నిషేధం విధిస్తున్నాం. అనుమతి ఉన్నవైనా, ఎలాంటి అనుమతీ అవసరం లేని ఉత్పత్తులు అయినా ఈ నిషేధం వర్తిస్తుంది. తదుపరి ఉత్తర్వులు జారీ చేసేవరకు ఇది అమల్లో ఉంటుంది. ఈ నిషేధం నుంచి ఏదైనా మినహాయింపు కావాలంటే.. ప్రభుత్వం నుంచి ముందుగానే అనుమతులు తీసుకోవాలి.." అని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫటీ) స్పష్టం చేసింది.

%జాతీయ భద్రత, ప్రజాప్రయోజనం నిమిత్తం ఈ చర్యలు తీసుకుంటున్నామని, తక్షణమే ఈ నిర్ణయాలు అమల్లోకి వస్తాయని ప్రకటించింది. భారత్ నుంచి వచ్చే దిగుమతులను నిషేధిస్తూ పాకిస్థాన్ ఇప్పటికే ప్రకటించగా.. తాజాగా భారత్ నిర్ణయంతో ఇరు దేశాల మధ్య వాణిజ్యం పూర్తిగా నిలిపోయినట్లైంది.



# ఆ ఉగ్రవాదుల్ని వదిపెట్టం.

## స్పష్టం చేసిన ప్రధాని మోదీ



జమ్మూకాశ్మీర్, పహల్గామ్‌లోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు పర్యాటకులపై కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఉగ్రమూకల కాల్పుల్లో మొత్తం 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఏప్రిల్ 22వ తేదీన జరిగిన ఈ సంఘటన ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం .. ఉగ్రవాదులకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే దిశలో చర్యలు మొదలెట్టింది. సరిహద్దుల దగ్గర యుద్ధ వాతావరణం నెలకొంది. ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రవాదం గురించి తరచుగా స్పందిస్తూనే ఉన్నారు. శనివారం కూడా ప్రధాని మోదీ ఉగ్రవాదంపై మాట్లాడారు. ఉగ్రవాదులపై .. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంగోలా ప్రెసిడెంట్ జావో లూరెన్కోతో ఢిల్లీలో ఉమ్మడి ప్రెస్ కాన్ఫిరెన్స్ జరిగింది. ఈ ప్రెస్ కాన్ఫిరెన్స్ సందర్భంగా ప్రధాని మోదీ

# కాంగ్రెస్ ఒత్తిడితోనే కేంద్రం కులగణన

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ఖమ్మం : కాంగ్రెస్ ఒత్తిడి చేయడం వల్లే కేంద్రం కులగణన చేసేందుకు నిర్ణయించిందని, ఇది రాహుల్ గాంధీ సాధించిన విజయమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండల పరిధిలోని మల్లన్నపాలెం గ్రామంలోని రామలింగేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణ అభివృద్ధి పనులకు ఇవాళ ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియా మాట్లాడుతూ%ెూ% తెలంగాణలో కులగణన చేసి దేశానికి రోల్ మోడల్‌గా నిలిచామన్నారు. ప్రభుత్వం నిర్ణయాల్లో కులగణనను పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. కులగణన సర్వే ఫలితాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలునిచ్చారు.

## తొలి క్వార్టర్ లో బొగ్గు ఉత్పత్తి టార్గెట్

# 160 లక్షల టన్నులు

### 1200 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీని తొలగించాలి

### సమీక్ష సమావేశంలో సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్




# స్కాములు చేసిన వారిని వదలం

## మంత్రి సీతక్క మాస్ వార్నింగ్



## ఇందిరమ్మ ఇళ్లలో తప్పులు జరిగితే

# మీరే బాధ్యులు

## అధికారులతో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, మే 3 (అక్షరం న్యూస్)**

నిరుపేదలకు గూడు కల్పించాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకొచ్చిందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పథకం కింద పేదలకు మాత్రమే లబ్ధి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. ఇందులో ఎలాంటి పొరపాట్లకు, తప్పులకు తావు ఉండొద్దని ఇంజనీర్లకు సూచించారు. ఆ బాధ్యతను ఇంజనీర్లపైనే పెడుతున్నట్లు చెప్పారు. అదేవిధంగా అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయితే ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. న్యాక్‌లో నేడు జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి ఈ వ్యాఖ్యలు చేశారు.



# వాణిజ్యం బంద్

పరోక్ష దిగుమతులపైనా నిషేధంతో దెబ్బ..

వాస్తవానికి పుల్వామా దాడి తర్వాత పాక్‌తో వాణిజ్యాన్ని భారత్ బాగా తగ్గించుకుంది. చాలా ఉత్పత్తులపై 200% కస్టమ్స్ సుంకాలు కూడా విధించింది. అయినా పళ్లు, నూనెగింజలు, ఔషధ మొక్కలు, బాదం, జీడిపప్పు వంటి డ్రైఫ్రూట్స్, రాగి ఖనిజం, గాజు ఉత్పత్తులు వంటి కొన్నిరకాల ఉత్పత్తుల దిగుమతులు మాత్రం నేరుగా జరుగుతున్నాయి. 2022–23లో భారత్ నుంచి పాక్‌కు సుమారు రూ.5,300 కోట్ల విలువైన ఎగుమతులు జరగ్గా.. పాక్ నుంచి దిగుమతుల విలువ సుమారు రూ.170 కోట్లు. అదే 2024–25 ఆర్థిక సంవత్సరంలో జనవరి నాటికి పాక్‌కు ఎగుమతులు సుమారు రూ.3,700 కోట్లకు తగ్గిపోతే.. దిగుమతులు కేవలం రూ.4 కోట్లలోపే కావడం గమనార్హం. అయితే ఆంక్షలు, సుంకాల నుంచి తప్పించుకోవడానికి.. పాక్ నుంచి చాలా వరకు ఉత్పత్తులను దుబాయ్, సింగపూర్, శ్రీలంక, ఇండోనేషియా వంటి దేశాలకు తరలించి, ఆయా దేశాల ఉత్పత్తులుగా చూపుతూ భారత్‌కు పంపుతుంటారని వాణిజ్య వర్గాలు చెబుతున్నాయి. ఇలా పరోక్షంగా వచ్చే పాక్ ఉత్పత్తుల విలువ సుమారు రూ.5 వేల కోట్ల వరకు ఉంటుందని అంటున్నాయి. ఇప్పుడు పాక్ నుంచి ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులపైనా నిషేధం విధిస్తున్నట్టు ప్రకటించడంతో.. పాకిస్థాన్‌లోని పలు రకాల పరిశ్రమలకు గట్టి దెబ్బపడుతుందని అంటున్నాయి.

%ప్రత్యక్షంగా, పరోక్షంగా కలిపి భారత్–పాకిస్థాన్‌ల మధ్య వాణిజ్యం విలువ రూ.84 వేల కోట్లకు పైనే ఉంటుందని వాణిజ్య వర్గాలు చెబుతున్నాయి. పాకిస్థాన్ నుంచి ప్రత్యక్ష, పరోక్ష మార్గాల్లో.. రాగి, రాగి ఉత్పత్తులు, పండ్లు, డ్రైఫ్రూట్స్, పత్తి, హిమాలయాల రాతి ఉప్పు, సల్ఫర్, గ్రానైట్, కొన్నిరకాల ముడి ఖనిజాలు, ప్లాస్టిక్ ఉత్పత్తులు, ఉన్ని, గాజు వస్తువులు, తోలు ఉత్పత్తులు భారత్‌కు దిగుమతి అవుతున్నాయి. ఇక భారత్ నుంచి ముఖ్యంగా మందులు, వ్యవసాయ ఉత్పత్తులు, కాఫీ, టీ, మసాలాలు, నూనెగింజలు పాక్‌కు ఎగుమతి అవుతాయి.

పాక్ మీదుగా ఆ విమానాలు బంద్!

భారత్, పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో.. యూరోపియన్ దేశాల విమానాలు పాకిస్థాన్ గగనతలం మీదుగా కాకుండా, చుట్టూ తిరిగి భారత్‌కు చేరుకుంటున్నాయి. ఇప్పటికే ఎయిర్ ఫ్రాన్స్, బ్రిటీష్ ఎయిర్‌వేస్, స్విస్ ఎయిర్‌వేస్ సంస్థలు తమ విమానాలను మళ్లించి నడుపుతుండగా.. తాజాగా లుఫ్తాన్సా (జర్మనీ), ఐటీఏ ఎయిర్‌వేస్ (ఇటలీ), లాట్ ఎయిర్‌వేస్ (పోలండ్) కూడా ఇదే నిర్ణయం తీసుకున్నాయి.

ప్రధాని మోదీతో ఒమర్ అబ్దుల్లా భేటీ పహల్గాం ఘటన తర్వాత తొలిసారి సమావేశం

న్యూఢిల్లీ, మే 3: పహల్గాం ఉగ్రదాడి తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తొలిసారి భేటీ అయ్యారు. ప్రధాని నివాసంలో 30 నిమిషాలకు పైగా జరిగిన ఈ సమావేశంలో ఉగ్రదాడితో పాటు అనంతర పరిస్థితులపై చర్చించారు. ఉగ్రదాడి ఘటన జమ్మూకశ్మీర్ ప్రజల మనస్సులను తీవ్రంగా కలచివేసిందని, హింసకు రాష్ట్ర ప్రజలు వ్యతిరేకమని ఒమర్ ప్రధానికి తెలిపారు.

# తొలి క్వార్టర్ లో బొగ్గు ఉత్పత్తి టార్గెట్

# 160 లక్షల టన్నులు

ఈ ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తికి పూర్తిగా అనుకూలంగా ఉండే మొదటి త్రైమాసిక కాలాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటూ 160 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని, 1200 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ , ఎండీ ఎన్.బలరామ్ ఏరియాల జనరల్ మేనేజర్ లను ఆదేశించారు.

హైదరాబాద్ సింగరేణి భవన్ లో నేడు జరిగిన అన్ని ఏరియాల సమీక్ష సమావేశంలో ఆయన ఉత్పత్తి, బొగ్గు రవాణా తదితర అంశాలపై సమీక్షించారు. గత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నెలలో సాధించిన బొగ్గు రవాణా 5.66 మిలియన్ టన్నులపై 2.7 శాతం వృద్ధితో ఈ ఏప్రిల్ లో 5.81 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా సాధించామని, అలాగే గత ఏడాది ఏప్రిల్ నెలలో సాధించిన 36.18 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ పై 10.6 శాతం వృద్ధితో ఏప్రిల్ లో 40 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబి తొలగించామని, ఇదే ఒరవడిని కొనసాగిస్తూ లక్ష్యాలు సాధించాలని ఛైర్మన్ సూచించారు.

ఒడిశా రాష్ట్రంలో కొత్తగా ప్రారంభించిన నైనీ బొగ్గు బ్లాకులో పనిచేసేందుకు సూపర్వైజర్ సిబ్బందిని ఎంపిక చేసి నెల రోజుల్లోగా అక్కడికి పంపించాలని ఆదేశించారు. కొత్తగా నియమించిన ఉద్యోగులను భూగర్భ గనుల్లో పనిచేసే విధంగా పోస్టింగులు ఇవ్వాలని కోరారు. సింగరేణి సంస్థలో మహిళా ఉద్యోగినిల సంఖ్య పెరిగిన రీత్యా వీరి నిర్వహణలో నడిపించడానికి ఒక ఓపెన్ కాస్ట్ గనిని , ఒక భూగర్భ గనిని ఎంపిక చేయాలని సూచించారు. ముందుగా ఒక పూర్తి షిఫ్టును కేవలం మహిళలు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

బొగ్గు రవాణా , నాణ్యతపై కూడా ఆయన సమీక్షించారు. నాణ్యత సరిగా లేనట్లయితే బొగ్గు అమ్మకాలు కుంటుబడతాయని, వినియోగదారులు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. కనుక నాణ్యతపై కిందిస్థాయి నుంచి పైస్థాయి అధికారుల వరకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ముఖ్యంగా పూర్తి పనిగంటలు సద్వినియోగం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (పీపీ మరియు పర్సనల్) కె.వెంకటేశ్వర్లు, జీఎం (సీపీపీ) శ్రీ ఎ.మనోహర్, అడ్వైజర్ ఫారెస్ట్రీ మోహన్ చంద్ర పరిగెన్, జీఎం మార్కెటింగ్ రాజశేఖర రావు, కార్పొరేట్ జీఎం లు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# స్కాములు చేసిన వారిని వదలం

మహబూబాబాద్: గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో స్కీముల పేరుతో స్కాములు చేసిన వారిని వదలమని మంత్రి సీతక్క హెచ్చరించారు. ఇవాళ(శనివారం) కొత్తగూడ మండలం బత్తులపల్లిలో మంత్రి సీతక్క పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. గొర్రెల పంపిణీ స్కీములో డబ్బులు తీసుకున్న వారిని ముక్కుపిండి వసూల్ చేస్తామని అన్నారు. తమ ప్రభుత్వంలో ఈ గొర్రెల పథకాన్ని వినుత్న%శీ%గా అమలు చేస్తామని ప్రకటించారు. రామప్ప వరల్డ్ హెరిటేజ్ కాబట్టి ప్రపంచ దేశాల సుందరీమణులను ఆహ్వానిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.
బడుగు బలహీనవర్గాలకు చెందిన నేత దామోదర సంజీవయ్య అని టీపీసీసీ మాజీ చీఫ్ వీ. హనుమంతురావు కొనియాడారు. శనివారం నాడు హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో వీహెచ్ మీడియాతో మాట్లాడారు. మే 7వ తేదీన దామోదర సంజీవయ్య వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడానికి పార్టీ ముఖ్య నేతలు అంతా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. దామోదర సంజీవయ్య వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహ ఆవిష్కరణ కోసం అదే రోజు వారి గ్రామానికి వెళ్తున్నానని తెలిపారు. సొంత ఇల్లు లేని ఏకైక ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య అని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా దామోదర సంజీవయ్య అందించిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హయాంలో బలహీన వర్గాల కోసం దామోదర సంజీవయ్య ఎనలేని కృషి చేశారని ఉద్ఘాటించారు. నెక్లెస్ రోడ్డులో ఉన్న సంజీవయ్య విగ్రహానికి నివాళులు అర్పించడానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, శ్రేణులు భారీగా హాజరుకావాలని హనుమంతురావు కోరారు.

# భూభారతిలో.. ఫీజు మినహాయింపు ఉన్నట్లా? లేనట్లా?

**సీసీఎల్ఏ నుంచి విడుదల కాని ఉత్తర్వులు**
**పైలట్ ప్రాజెక్టు మండలాల్లో గందరగోళం**
**రేపటి నుంచి మరో 28 మండలాల్లో అమలు**
**రేపు ఉత్తర్వులు వచ్చే అవకాశం!**

హైదరాబాద్, మే 3 :
భూభారతి దరఖాస్తులకు ఫీజు మినహాయింపు ఉన్నట్లా? లేనట్లా? అనే గందరగోళం నెలకొంది. ప్రయోగాత్మకంగా ఈ ప్రాజెక్టును అమలు చేస్తున్న నాలుగు మండలాల్లో వచ్చిన దరఖాస్తులను జూన్ 2లోగా పరిష్కరించాల్సి ఉండగా.. ఫీజు విషయంలో ఎటూ తేలక.. పలు చోట్ల డాక్యుమెంట్లు అప్‌లోడ్ అవ్వడం లేదని రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి. గత నెల 17న రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ అంశంపై స్పష్టతనిచ్చారు. ఎలాంటి సేవారుసుం లేకుండానే.. ఉచితంగా సమస్యలను పరిష్కరిస్తామని ప్రకటించారు. అయితే.. పైలట్ ప్రాజెక్టు మండలాల్లో కొన్నిచోట్ల ఫీజు చెల్లించకుండా దరఖాస్తుల అప్‌లోడ్‌కు వీలు కుదరడం లేదని రెవెన్యూ యంత్రాంగం చెప్పడం గమనార్హం..! ఫీజు మినహాయింపుపై అధికారికంగా ఉత్తర్వులు వచ్చాకే.. ఈ సమస్యకు పరిష్కారముంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

రేపటి నుంచి 28 మండలాల్లో..

రెండో దశలో భాగంగా ఈనెల 5వ తేదీ నుంచి 28 మండలాలను భూభారతి పరిధిలోకి తీసుకువస్తారు. ఆయా మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించి, దరఖాస్తులను స్వీకరిస్తారు. ముందు నుంచి ప్రభుత్వం సమస్యలను ఉచితంగానే పరిష్కరిస్తామని పేర్కొన్నా.. పైలట్ మండలాల మాదిరిగా ఇక్కడ కూడా దరఖాస్తులు అప్‌లోడ్ కాకపోతే మరింత గందరగోళం నెలకొనే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఫీజు మినహాయింపు జీవో రానందున.. దరఖాస్తులను ఉచితంగా అప్‌లోడ్ చేయడం కుదరడం లేదని పలువురు డేటా ఎంట్రీ ఆపరేటర్లు చెబుతున్నారు.

పైలట్ ప్రాజెక్టు తొలిదశ నాలుగు మండలాల్లో వచ్చిన 11,630 దరఖాస్తుల్లో.. పట్టాదార్ పాస్‌పుస్తకాల కోసం 3,446, సాదా బైనామాకు పరిష్కారం కోసం 2,796 అర్జీలు వచ్చినట్లు వివరిస్తున్నారు. ఇప్పటికే ఈ తరహా సేవలకు ఫీజులు ఉండడంతో.. ఉచితంగా అప్‌లోడ్ చేయడం సాధ్యం కావడం లేదంటున్నారు. ఈ నేపథ్యంలో సీసీఎల్ఏ అధికారులు సోమవారం ఉత్తర్వులు ఇచ్చే అవకాశాలున్నాయి. ఆర్థికపరమైన అంశం కావడంతో ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోవడంలో కాస్త ఆలస్యం జరిగినట్లు.. ఉత్తర్వులు రాగానే భూభారతి పోర్టల్‌లో మార్పులు చేస్తారని తెలుస్తోంది.

ప్రస్తుతం సేవలకు ఫీజులు ఇలా..

రిజిస్ట్రేషన్లకు నిర్ణీత స్టాంప్ డ్యూటీ చెల్లించాలి

రిజిస్ట్రేషన్ స్లాట్ రీ–షెడ్యూల్‌కు మొదటి సారి ఉచితం. రెండోసారి రూ.500. మూడోసారి.. ఆపైన ఆర్నెల్లలోపు రీ–షెడ్యల్‌కు రూ.1000

మ్యుటేషన్ లేదా వారసత్వ సేవలకు ఎకరానికి రూ.2500, లేదా గుంటకు రూ.62.50 ఫీజు ఉంటుంది

పట్టాదారు పాస్ పుస్తకానికి రూ.300

హక్కుల నమోదు సవరణలు, అప్పీళ్ల కోసం రూ.1,000

హక్కుల రికార్డు నకలు కోసం రూ.10






### ఇందిరమ్మ ఇళ్లలో తప్పులు జరిగేత

# మీరే బాధ్యులు

న్యాక్ లో 390 మంది అసిస్టెంట్ ఇంజనీర్లు శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం న్యాక్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. రిజిస్ట్రేషన్ల

శాఖలో పదోన్నతి పొందిన వారికి ఆర్డర్ కాపీలను అందజేశారు. గృహ నిర్మాణ శాఖకు మంచి పేరు తేవాలని ఇంజనీర్లను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. ఎక్కడ తప్పు జరగకుండా చూసే బాధ్యత ఇంజనీర్లదేనని చెప్పారు. 'తప్పు జరిగిందని చెబితే చాలు.. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. టోల్‌ఫ్రీ నెంబర్ ఇస్తాం.. ఎవరైనా సరే దానికి ఫోన్ చేసి వివరాలు చెప్పవచ్చు. నిజమైన పేదలకే ఇళ్లు కేటాయించాలనేది ప్రభుత్వ సంకల్పం. ఇందులో మరో మాట లేదు. అర్హులను ఎంపిక చేసేటప్పుడు అన్ని విషయాలూ పరిశీలించాలి. ఇళ్ల నిర్మాణంలో చిన్న ఫిర్యాదు వచ్చినా ఊరుకునేది లేదు" అని పొంగులేటి ఇంజనీర్లకు స్పష్టం చేశారు.

# ఆ ఉగ్రవాదుల్ని వదిపెట్టం.

మాట్లాడుతూ.. ' మానవాళి మనుగడకు టెర్రరిజం అతి ప్రమాదకరమైనదని రెండు దేశాలు నమ్ముతున్నాయి. టెర్రరిస్టులపై .. టెర్రరిజాన్ని సపోర్టు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న దృఢనిశ్చయంతో ఉన్నాము. సరిహద్దుల దగ్గర టెర్రరిజాన్ని అరికట్టడంతో మాకు సహకరిస్తున్నందుకు అంగోలాకు కృతజ్ఞతలు.

దాదాపు రెండు దేశాలు 40 ఏళ్లుగా భాగస్వామ్యంలో కలిసి ముందుకు నడుస్తున్నాయి. అంగోలా స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నపుడు.. ఇండియా నమ్మకం, స్నేహంతో అండగా నిలిచింది. ఆఫ్రికన్ దేశాల నుంచి మాకు గత పదేళ్లు ఎంతో వేగవంతమైన సహకారం అందింది. వ్యాపారం 100 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఎనిమిది దేశాల్లో ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్లను తెరిచాము. ఓ ఐదు దేశాల్లో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణంలో సహకరిస్తున్నాము. ఆఫ్రికాలో 17 కొత్త ఎంబసీలను తెరిచాము' అని అన్నారు.

## బియ్యం అమ్ముకుంటే రేషన్‌కార్డు రద్దు

హైదరాబాద్, మే 3
ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే సన్నబియ్యాన్ని అమ్ముకుంటే చర్యలు తప్పవని రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇలా అమ్ముకున్నవారి రేషన్ కార్డులు రద్దుచేస్తామని ఇప్పటికే ప్రకటించిన అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నారు. మంచిర్యాల జిల్లా తాండూరు మండంలోని అచలాపూర్ గ్రామంలో శనివారం అధికారులు 11 రేషన్ కార్డులు రద్దుచేశారు. వీరు రూ.16 చొప్పున 1.91 క్వింటాళ్ల బియ్యాన్ని అమ్ముకున్నారని అధికారులు తెలిపారు. రేషన్ బియ్యం అమ్మినవారితోపాటు కొన్నవారిపైనా కేసులు నమోదుచేస్తామని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు. 2

## కాంగ్రెస్ ఒత్తిడితోనే కేంద్రం కులగణన

అదేవిధంగా ప్రభుత్వానికి బీసీలు ఎల్లప్పుడూ అండగా ఉండాలని కోరారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా సామాజిక అసమానతలు తొలగించడానికి దేశవ్యాప్తంగా కులగణన చేయాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. కులగణన ఆధారంగా బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపామన్నారు. కులగణన చేపట్టాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తున్నా.. పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు ప్రజల ఒత్తిడికి తలొగ్గి అందుకు ఒప్పుకుందని తెలిపారు. రాష్ట్రంలో తాము నిర్వహించిన కులగణనను ఇన్నాళ్లు అపహాస్యం చేసిన బీజేపీ ఇప్పుడు తమ దారిలోకి రావడం సంతోషకర పరిణామమని భట్టి అన్నారు.

# వేల బస్తాల ధాన్యం తడిసిముద్ద

**కొనుగోళ్లలో జాప్యంపై ఆగ్రహించిన రైతులు**
**హైదరాబాద్–శ్రీశైలం హైవేపై రాస్తారోకో**
**రాష్ట్రంలో పలుచోట్ల 45 డిగ్రీల ఉష్ణోగ్రత**
**నేడు, రేపు వర్ష సూచన**

రంగారెడ్డి జిల్లా ఆమనగల్లులో శనివారం సాయంత్రం కురిసిన భారీ వర్షం రైతులకు అపార నష్టాన్ని మిగిల్చింది. మార్కె ట్ యార్డ్‌లో ఆరబోసిన వేల బస్తాల ధాన్యం తడిసిపోయింది. గత నెల 18న ఆమనగల్లు మార్కెట్ యార్డ్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. ఆమనగల్లు, తలకొండపల్లి మండలాల నుంచి రైతులు పెద్ద ఎత్తున ధాన్యాన్ని తీసుకొచ్చారు. శనివారం ఉదయం సుమారు 800 బస్తాల ధాన్యాన్ని తూకం వేసి మిల్లుకు తరలించడానికి మార్కెట్ ఆవరణలో ఉంచారు. అకాల వర్షంతో ఆరబోసిన, కుప్పలు వేసిన వరి ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. కొనుగోళ్లలో జాప్యం వల్లే ధాన్యం తడిసి నష్టం వాటిల్లిందని ఆగ్రహించిన రైతులు హైవేపై రాస్తారోకో చేపట్టారు. దీంతో గంటపాటు వాహనాలు నిలిచిపోయాయి. రైతు ల ఆందోళనకు బీఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. సీఐ జానకిరామ్ రెడ్డి రైతులు, బీఆర్ఎస్ నాయకులకు నచ్చజెప్పి మార్కెట్ యార్డులోకి తీసుకువెళ్లారు.

మార్కెట్ ఛైర్‌పర్సన్ యాట గీతా నర్సింహతో మాట్లాడి కొనుగోళ్లలో జాప్యం లేకుండా చూస్తామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. కేశంపేట మండలంలో కూడా ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. కొత్తపేట–కోనాయపల్లి గ్రామాల ప్రధాన రహదారిపై చెట్లు విరిగిపడి రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. యాచారం, కడ్తాల మండలాల్లో శుక్రవారం రాత్రి కురిసిన వడగళ్ల వర్షంతో ధాన్యం నీటి పాలైంది. మామిడికాయలు నేలరాలాయి. మరోవైపు, రాష్ట్రంలో మండుతున్న ఎండలు ప్రజలను ఠారెత్తిస్తున్నాయి. శనివారం నిర్మల్ జిల్లాలో అత్యధికంగా దస్తూరాబాద్‌లో నర్సాపూర్(జి)లో 45.2 డిగ్రీలు, భైంసా, దస్తూరాబాద్, కుభీర్, కుంటాల, తానూర్‌లో 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నిర్మల్ జిల్లాలో వడదెబ్బకు ఇద్దరు మృతిచెందారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎండలు మండుతున్నాయి. ఇబ్రహీంపట్నం మండలం గోదూర్‌లో అత్యధికంగా 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కాగా, రాష్ట్రంలో కొన్నిచోట్ల ఆది, సోమవారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

ఊడిపడ్డ చర్లపల్లి రైల్వే స్టేషన్ పైకప్పు

: కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన చర్లపల్లి రైల్వే శాటిలైట్ టెర్మినల్ ప్రధాన భవనం డొల్లతనం బయటపడింది. శనివారం సాయంత్రం ఈదురుగాలుతో కూడిన వర్షానికి పైకప్పు భాగాలు, సోలార్ విద్యుత్ ఫలకాలు ఊడిపడ్డాయి. 3 నెలల క్రితం అట్టహాసంగా ప్రారంభించిన రైల్వే టెర్మినల్ 9వ నంబరు ప్లాట్‌ఫామ్‌ను ఆనుకొని ఉన్న ప్రవేశ ద్వారం రూఫింగ్ షీట్లు, రేకులు, ఈ ఫలకా లు పెద్ద శబ్దం చేస్తూ పడిపోయాయి. అదృష్టవశాత్తూ ఆ సమయంలో అక్కడ ప్రయాణికులు, సిబ్బంది లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. భవనం పైకప్పు భాగా లు 30 మీటర్ల ఎత్తు నుంచి పడడంతో సిబ్బంది కంగారుగా బయటకు పరుగులు తీశారు. ఈ ఘటనపై స్టేషన్ మేనేజర్ ఉన్నతాధికారులకు నివేదించినట్లు తెలిసింది. నిర్మాణంలో లోపాలే కారణమని తెలుస్తోంది.



# వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరండి.. గ్రామాలలో అధ్యాపకులు విస్తృత ప్రచారం..







**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 2/వైరా (అక్షరంన్యూస్)**

వైరా పట్నంలోని వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమైనయని, కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి నవీన్ జ్యోతి తెలిపారు.ఇంటర్ బోర్డు ఆదేశాల ప్రకారం మే ఒకటో తేదీ నుంచి విద్యార్థులు ఇంటర్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్ తీసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపిసి, సిఈసి,హెచ్ఈసి, ఇంగ్లీష్ మీడియం/ తెలుగు మీడియం ఉన్నాయని తెలుపుతూ, సెకండ్ లాంగ్వేజ్ లో తెలుగు మరియు హిందీ ఉన్నాయని అలాగే ప్రథమ సంవత్సరం ఒకేషనల్ కోర్సులలో ఏఈటి , ఎం ఈ కోర్సులు ఉన్నాయని తెలుపుతూ, 2004 -2005 విద్యా సంవత్సరంలో తమ కళాశాలలో ప్రథమ సంవత్సరం హెచ్ ఈసీ చదువుతున్న ఎన్ .మనీ సంపన్న విద్యార్థిని491/500మార్కులు సంపాదించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా సెకండియర్ బి. మౌనిక 951/1000 బిపిసి , రావటం జరిగింది తెలుపుతూ, వైరా పట్టణ పరిసర ప్రాంతాల్లోని పదో తరగతి పాస్ అయిన విద్యార్థిని, విద్యార్థులు వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాలలో చేరవలసిందిగా కోరుతూ, ఎటువంటి ఫీజు లేకుండా ,అర్హులకు స్కాలర్షిప్, పాఠ్యపుస్తకాలు, అంకిత భావం కలిగిన పూర్తిస్థాయి అధ్యాపకులు, నాన్ టీచింగ్ స్టాఫ్ ,గ్రంథాలయము, ల్యాబ్ సౌకర్యము, ఎన్ఎస్ఎస్ మరియు విద్యార్థులకు బస్సు పాసు మొదలైన సౌకర్యాలు ఉన్నట్టు తెలిపారు .

ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు తమ యొక్క ఉత్తీర్ణత శాతాన్ని మరియు కళాశాల వివరాలతో కూడిన కరపత్రాన్ని ,ఫ్లెక్సీలు తో వైరా కళాశాల పరిధిలోని వివిధ గ్రామాల్లో విద్యార్థులు కు తెలియజేస్తూ వైరా జిజేసి, ప్రిన్సిపాల్, శ్రీమతి ఎల్ నవీన జ్యోతి ప్రచారం చేయడం జరిగిందని తెలిపారు.

# అంకితభావంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యాబోధన కొనసాగించండి..







ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి నవీన జ్యోతి , అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు

### ఇంటర్మీడియట్ ప్రత్యేక అధికారి సి. హెచ్ యాదగిరి

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 2 /వైరా ( అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంకితభావంతో పూర్తి శక్తి సామర్థ్యం ఉపయోగించి విద్యార్థులకు బోధన కొనసాగించాలని, తెలంగాణ ఇంటర్ బోర్డు జాయింట్ సెక్రెటరీ సిహెచ్ యాదగిరి తెలిపారు.ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ప్రసాద్ ఐఏఎస్ , ఆదేశానుసారం ఖమ్మం జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమించబడిన సిహెచ్ యాదగిరి తమ విధి నిర్వహణలో భాగంగా వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలని సందర్శించారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను గురించి కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరంలో అధ్యాపకులు నూతన విధానాలతో బోధన కొనసాగించాలని, సమాజం మెచ్చే విధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బోధన కొనసాగాలని, ప్రస్తుతం ఇంటర్మీడియట్ లో అడ్మిషన్ విషయములో ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే టీచింగ్ ,నాన్ టీచింగ్ సిబ్బందికి ఉంది అనే విశ్వాసాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా అడ్మిషన్ మరియు బోధనలో అనుసరించవలసిన అనేక విషయాలను అధ్యాపకులు కు సూచించారు. అనంతరం

వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల ప్రచార ప్రచార ఫ్లెక్సీని, కరపత్రాన్ని ఆవిష్కరించారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి..

**ముగ్గురు మంత్రులు జిల్లాలోఉన్న ధాన్యం రైతుల అగచాట్లు తీరడం లేదు ..**
**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,**
**మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 2 /తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ:- ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న ధాన్యం రైతుల అగచాట్లు తీరడం లేదు అని,రబీ సీజన్ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు అన్నారు.

శనివారం తల్లాడ మండలం లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో అన్నారుగుడెం , నరసింహారావు పేట, గోపాల్ పేట, గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడుతున్న ఇబ్బందులు లను పరిశీలించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు , నల్లమోతు మోహన్ రావు మాట్లాడుతూ గడిచిన ఇరవై రోజులు నుంచి ధాన్యం రాసులు పోసి కొనుగోలు కోసం రైతులు ఎదురుచూస్తున్న పరిస్థితి ఉందని అన్నారు.

కొన్ని కొనుగోలు కేంద్రాల్లో గన్ని సంచులు సరఫరా చేయకపోవడంతో కటాలు వేయడం లేదని కటాలు వేయాలంటే గన్ని సంచులు అవసరమైన మేరకు రైతులకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు, అకాల వర్షాలతో రైతులు ఉదయం 10 గంటలకు వరకు ధాన్యం ఆరబెట్టి సాయంత్రం 3 గంటల నుంచి రాసులు పోగు వేయడం, వర్షం కు తడవకుండా పట్టాలు కప్పడం నిత్యకృత్యం అయింది అన్నారు, పగలు తీవ్ర ఎండలు, రాత్రి ఉరుములు మెరుపులు గాలి ధూము, వర్షం తో రైతులు అగచాట్లు పడుతున్నారు అని మరోవైపు మిల్లర్లు ఇదే అవకాశంగా క్వింటాలకు ఐదు నుంచి పది కేజీలు తరుగు పేరుతో కటింగ్ పెట్టడం జరుగుతుందని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వందలాది కల్లోల్లో లక్షల క్వింటాళ్ల ధాన్యం వర్షాలకు తడిసి రైతు నష్టపోయే పరిస్థితి ఉందని జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు తమ బాధ్యతగా భావించి ధాన్యం రైతులకు నష్టం జరగకుండా యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు రైతుల పక్షాన రైతు సంఘం ఉద్యమం చేస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మహిళా రైతు జిల్లా కో కన్వీనర్ బొంతు సమత, రైతు సంఘం మండల నాయకులు పేరసాని వెంకటేశ్వరరావు,పుల్లి వెంకట నరసయ్య, సుంకర కృష్ణయ్య, చీకటి వెంకటేశ్వరరావు, పేరసాని రాజేశ్వరరావు, సుంకర రామారావు,పోట్ల సత్యనారాయణ కృష్ణ రాజేష్, మహిళా రైతులు పాల్గొన్నారు

జిల్లా అధికారులు దృష్టి కి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రైతులు సమస్యలు ఫోన్ ద్వారా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు వివరించారు,గన్ని సంచులు సరఫరా చేసి కటాల సకాలంలో అయ్యే విధంగా చూస్తామని అధికారులు హామీ ఇచ్చారు.



## విషపురుగు కాటుతో మహిళా మృతి

ఓదెల/ పెద్దపల్లి మే 03

(అక్షరం న్యూస్) పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఓదెల గ్రామంలో గాండ్ల రాజమ్మ వయస్సు 70 సంవత్సరాలు ఆమెను ఏదో విషపు కీటకం కుట్టగా సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మరణించినదని ఆమె కుమారుడు గాండ్ల సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎఎస్ఐ కిషన్ తెలిపినారు

## నేడు జరిగే తెలంగాణ యాదవ మహాసభ జిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండి..

**మాజీ వైరా మార్కెట్ కమిటీ చైర్మన్. గుమ్మా రోశయ్య యాదవ్**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 2 (అక్షరంన్యూస్)**

తెలంగాణ యాదవ్ మహాసభ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి.మే 4 ఆదివారం ఉదయం 10 గంటలకు ఖమ్మం లోనే ఇల్లెందు క్రాస్ రోడ్ దగ్గర ఉన్న టిటిడిసి భవనంలో తెలంగాణ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా స్థాయి జనరల్ బాడీ సమావేశం కురాకుల నాగభూషణం అధ్యక్షతన జరుగుతుంది ఈ సమావేశానికి యాదవ్ బంధుమిత్రులు అందరూ హాజరై జయప్రదం చేయాలని తెలంగాణ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా కార్యదర్శి వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య యాదవ్ పేర్కొన్నారు. ఈ జయప్రదం కోసం వైరా కొనిజర్ల మండలాల్లో గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మల్సూర్ యాదవ్, యువజన అధ్యక్షులు జడ మల్లేష్ యాదవ్, జిల్లా నాయకులు వాకదాని రామకృష్ణ యాదవ్ ,జవ్వాజి నాగరాజు యాదవ్ ,రాచ బంటి వంశీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో అడ్మిషన్స్



**ఓదెల/పెద్దపల్లి మే 03(అక్షరం న్యూస్)**

కస్తూర్బా పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభమైన అని పాఠశాల ఎస్ఓ జ్యోతి తెలిపారు ఈ సందర్భంగా శనివారం అక్షరం ప్రతినిధితో మాట్లాడుతూ వెల్లడించిన ఫలితాల్లో ఇంటర్లో 21 కి 21 పాసై ప్రభంజనం సృష్టించారని పదవ తరగతిలో 48 మందికి 48 పాసై చరిత్ర సృష్టించారని ఇలాంటి పాఠశాలలో చేరేందుకు అవకాశం కల్పిస్తున్నామని

ఆరవ తరగతి కి 40 సీట్లు ఇంగ్లీష్ మీడియం మరియు ఇంటర్ ఎంపీసీ 40 సీట్స్ ఇంగ్లీష్ మీడియం ఇంటర్ బై పి సి 40 సీట్లు ఇంగ్లీష్ మీడియం కు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు అదేవిధంగా మా పాఠశాలలో విశాలమైన వాతావరణం కళాశాలలో చక్కటి విద్య నిష్ణాతులైన ఉపాధ్యాయుల బృందం బోధన యోగ కంప్యూటర్ విద్య కరాటే ఆటలు పాటలు ఒకేషనల్ కోర్స్ ఇంటర్మీడియట్ పూర్తి అయిన వారికి ఎంసెట్ ఆన్లైన్ కోచింగ్ ఫ్రీ అదేవిధంగా మంచి భోజన వసతి మినరల్ వాటర్ ఆరోగ్యం పట్ల 24 గంటలు కేరింగ్ గైడెన్స్ 100% ఉత్తీర్ణత సాధిస్తున్న ఏకైక సంస్థ మన కస్తూర్బా పాఠశాల అని కస్తూర్బా పాఠశాలలో చేరిన విద్యార్థుల కు బంగారు భవిష్యత్తు చూపించడమే మా బాధ్యత అని అన్నారు ఆన్లైన్లో అప్లికేషన్ పెట్టుకొని అడ్మిషన్లు కొరకు సంప్రదించాలని ఎస్ఓ జ్యోతి తెలిపారు

## ప్రజాపాలనపై ఓర్వలేకే అసత్య ఆరోపణలు..

**కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 2 /వైరా (అక్షరంన్యూస్)**

ప్రజాపాలనపై ఓర్వలేకే అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో కమిటీ ద్వారా ఇంటి ఎంపిక చేస్తున్న సమయంలో ప్రతిపక్ష పార్టీలు అయినా బిఆర్ఎస్, బిజెపి వాళ్లు ప్రజాపాలన ను ఓర్వలేకే ఆసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. పదేళ్ల పాలనలో అటు దేశంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్న ప్రభుత్వాలు వారు ఇచ్చిన వాగ్దానాలు మరిచి ఎన్నికల్లో మాత్రమే హామీలను వాడుకొని వాటికి ఎగనామం పెట్టేశారన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద మోడీ డబుల్ బెడ్ రూమ్ పథకం కింద కేసీఆర్ ప్రజలకి ఏనాడు న్యాయం చేయలేదని మండిపడ్డారు. ఈనాడు ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం జరగడం వారికి ఏమాత్రం మింగుడు పడటం లేదని, అలా ఓర్వలేకే ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని ప్రజలను మభ్యపెట్టి వారిని మోసం చేయడానికి చూస్తున్నారన్నారు. ఎలాంటి అవకతవకలు లేకుండా ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. మా ప్రభుత్వం తీసుకుంటున్న చారిత్రాత్మక నిర్ణయాలు రాష్ట్ర ప్రజలకి వాటి ఫలాలు అందుతాయని మా నాయకులు, కార్యకర్తలు అందరూ ఎలాంటి తప్పులు చేయరని, ఇలాంటి నీతిమాలిన రాజకీయాలు మానుకోవాలని ప్రతిపక్ష పార్టీలు అయినటువంటి బిజెపి, బిఆర్ఎస్ పార్టీకార్యకర్తలకి ధీటుగా హెచ్చరించారు.

## నీట్ యు.జి. ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు శుభాకాంక్షలు..

**ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికల రామకృష్ణ,**




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 2)అక్షరంన్యూస్)**

వైద్య కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం నేడు జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష రాసే అభ్యర్థులు ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికల రామకృష్ణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష 2,739 మంది విద్యార్థులు 6 పరీక్షా కేంద్రాలలో పరీక్ష రాసి విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడ ఎటువంటి మాల్ ప్రాక్టీస్ నమోదు కాకుండా తగు చర్యలు తీసుకోవాలని రామకృష్ణ పేర్కొన్నారు.

## చింతనిప్పు నరసింహారావుకు ఎంపీ ఆర్ఆర్ఆర్ పరామర్శ..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 3 (అక్షరంన్యూస్)**

పెనుబల్లి మండలం గణేష్ పాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చింతనిప్పు నరసింహారావును ఖమ్మం పార్లమెంటు సభ్యులు రఘురాం రెడ్డి శనివారం పరామర్శించారు.

గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎంపీ ఖమ్మంలోని నరసింహారావు ఇంటికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు. శస్త్ర చికిత్స జరిగిన తీరు, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పూర్తి విశ్రాంతి తీసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పైడిపల్లి సత్యనారాయణ, చింతనిప్పు కృష్ణ చైతన్య, కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాజీ ఎంపీ నామ విస్తృత పర్యటన..

## మాజీ మంత్రి వర్యులు వనమా, మాజీ ఎమ్మెల్యేలు తాటి, మెచ్చా లతో కలసి పలు కార్యక్రమాలకు హాజరైన నామ..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 3 (అక్షరంన్యూస్)**

బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విస్తృతగా పర్యటించారు ఈ పర్యటనలో
భాగంగా మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వరరావు, మెచ్చా నాగేశ్వరరావు లతో కలసి పలు కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. ముందుగా కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ లో మాజీ మంత్రి వర్యులు వనమా వెంకటేశ్వరరావు నివాసానికి వెళ్లిన ఆయనకు వనమా పుష్పాగుచ్ఛం ఇచ్చి, శాలువ తో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అక్కడ నుండి పాల్వంచ రూరల్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పూసల విశ్వనాథం కుమారుడు సాయి చరణ్ వివాహం సాయి రుచిత తో ఇటీవల జరగగా పాండురంగాపురం గ్రామంలోని వారి నివాసానికి వనమా వెంకటేశ్వరరావు తో కలసి వెళ్లి నూతన వధూవరులు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు అలానే పాల్వంచ పట్టణం,
ఇందిరా నగర్ కాలనీ వాస్తవ్యులు మాలంపాటి గోవిందరావు మాతృమూర్తి పాపమ్మ ఇటీవల మరణించారు కాగా శనివారం నాడు జరిగిన పాపమ్మ దశదిన కర్మకు హాజరై పాపమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం అశ్వారావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డి పల్లి మండలం లో స్థానిక మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వరరావు లతో కలసి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరరావు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు ముందుగా అబ్బుగూడెం గ్రామానికి చెందిన పైడిమర్ల శ్రీనివాసరెడ్డి కుమారుడు సాయి తేజ రెడ్డి వివాహం వేంసూరు మండలం చోడవరం గ్రామానికి చెందిన అలు చెన్నారెడ్డి సరితల కుమార్తె లక్ష్మితో ఇటీవల జరగగా వారి నివాసానికి వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించారు అనంతరం మండలం బి ఆర్ ఎస్ నాయకులు వీరబోయిన వెంకటేశ్వర్లు తండ్రి వీరబోయిన ఉద్దండు ఇటీవల మరణించగా మద్రిగూడెం గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు పరామర్శించారు అలానే పలగాని నాగరాజు, కళ్యాణి దంపతుల కుమారుడు ఉదయ్ కిరణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం విదితమే కాగా వారి నివాసానికి మాజీ ఎంపీ నామ వెళ్ళి ఉదయ్ కిరణ్ చిత్ర పటానికి పూలు వేసి నివాళు లర్పించారు. చిన్న వయసులో మరణించడం పట్ల విచారం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు తన



ప్రగాఢ సంతాపం తెలిపారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ అనంతరం జరిగిన ఈ పర్యటన బీఆర్ఎస్ కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపింది. ప్రజలతో మమేకమై వారి అభిప్రాయాలు, సమస్యలను నామ ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు.
ఈ కార్యక్రమాల్లో ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు, మంతపురి రాజు గౌడ్, మల్లెల శ్రీరామ్ మూర్తి, కొట్టే వెంకటేశ్వర్లు, తాళ్లూరి జీవన్ కుమార్, మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి, వగ్గేల పూజ, మోరంపూడి అప్పారావు, భారత రాంబాబు, సురా వెంకటేశ్వరరావు, రాఘవులు, కొత్తూరు వెంకటేశ్వరరావు, మార్గం గురవయ్య, కాంపల్లి కనకేష్, చందు నాయక్, వీరు నాయక్, సింధు తపస్వి, బట్టు మంజుల, జూపల్లి దుర్గాప్రసాద్, ముత్యాల ప్రవీణ్, శేఖర్, రమేష్, రమణ, తెలంగాణ సురేష్, భూక్యా వీరు నాయక్, ఆనంద్, రామకృష్ణ, ఇక్బాల్, మున్నీర్, రజాక్, సురేష్, లోహిత్ సాయి, అఖిల్ మహర్షి, మురళి శేఖర్, భూపతి శ్రీను, నర్సారెడ్డి, కృష్ణ, మోహన్ రావు, ప్రసాద్, చెన్నారెడ్డి, బాబురావు, బడికల్ శ్రవణ్, గోపాల్, వెంకటేష్, వేణు, చల్లా రాంబాబు, యాకూబ్, బాదుషా, శివ, పాల్వంచ రాజేష్,
రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్లుగా పహల్గామ్‌లోనే ఉగ్రవాదులు!

## పాక్ నుంచి ఇండియాకు ఎలా వచ్చారు? రెండేళ్లు ఎక్కడున్నారు? విస్తుపోయే నిజాలు

**ఓదెల/ పెద్దపల్లి మే 03(అక్షరం న్యూస్)**

జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఎన్ ఐ ఏ దర్యాప్తు ప్రకారం, దాడికి పాల్పడిన ఉగ్రవాదులు రెండేళ్ల క్రితం పాకిస్థాన్ నుండి వచ్చి, స్థానిక కశ్మీరు వారి సహాయంతో కార్యకలాపాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. భద్రతా దళాలు ఉగ్రవాదులను పట్టుకోవడానికి గాలింపు చర్యలు చేపట్టాయి.రెండేళ్లుగా పహల్గామ్‌లోనే ఉగ్రవాదులు! పాక్ నుంచి ఇండియాకు ఎలా వచ్చారు? రెండేళ్లు ఎక్కడున్నారు? విస్తుపోయే నిజాలు
జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ దాడిపై ఇప్పటికే ఎన్ఐఏ(నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ) దర్యాప్తు మొదలుపెట్టింది. అయితే.. ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులు రెండేళ్ల క్రితమే పాకిస్థాన్ నుంచి ఇండియాకు వచ్చినట్లు తెలుస్తోంది. ఉగ్రవాదులు మూసా, అలీ రెండేళ్ల క్రితమే ఇండియాకు దొంగదారిలో వచ్చి థోకర్ కశ్మీర్‌లో స్థానిక గైడ్‌లుగా పనిచేస్తున్నారు. దక్షిణ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలోని గుర్రే గ్రామానికి చెందిన థోకర్, 2018లో పాకిస్తాన్‌కు వెళ్లి గత సంవత్సరం లోయకు తిరిగి వచ్చాడని పోలీసు రికార్డులు చెబుతున్నాయి. శిక్షణ పొందిన పాకిస్తానీ ఉగ్రవాదులకు అతను స్థానిక మార్గదర్శిగా వ్యవహరించాడని అధికారులు భావిస్తున్నారు.కిష్త్వార్ వైపు వెళ్లే ముందు మూసా సాంబా, కథువా సెక్టార్ల ద్వారా ఇండియాలోకి చొరబడ్డాడని సమాచారం. మూసా సెప్టెంబర్ 2023లో ఇండియా నుంచి బుద్గాం జిల్లాలో ప్రధానంగా చురుగ్గా ఉండేవాడని, మూసా తర్వాత అలీ ఇండియాలోకి ప్రవేశించి శ్రీనగర్ నగర శివార్లలోని దచిగాం అడవులలో కార్యకలాపాలు నిర్వహించేవాడని తెలుస్తోంది. ఈ ఇద్దరు పాకిస్తానీ ఉగ్రవాదులకు దాదాపు 15 మంది స్థానిక కశ్మీరీ ఓ జి డబ్ల్యూ(ఓవర్ గ్రౌండ్ వర్కర్లు),



ఉగ్రవాద సహాయకులు సహాయం చేశారని భద్రతా సంస్థలు అనుమానిస్తున్నాయి. వీరి ద్వారానే పాకిస్తాన్ నుండి ఆయుధాలు కూడా ఉగ్రవాదులకు అందాయి.కాగా దాడికి పాల్పడిన ఉగ్రవాదులను పట్టుకోవడానికి భద్రతా దళాలు విస్తృతమైన ఆపరేషన్లు ప్రారంభించాయి. పహల్గామ్ మారణహోమం తరువాత బైసరన్ సమీపంలోని దట్టమైన అడవుల్లోకి పారిపోయారని అధికారులు అనుమానిస్తున్నారు. అనంత్‌నాగ్‌లోని పహల్గామ్ తహసీల్‌లోని హపత్ నార్ గ్రామ సమీపంలోని అడవుల్లో ఉగ్రవాదులు ఉన్నట్లు భద్రతా దళాలు మొదట గుర్తించాయి, కానీ, ఉగ్రవాదులు అక్కడి నుంచి తప్పించుకున్నారని నివేదికలు చెబుతున్నాయి. తరువాత వారు కుల్గాం అడవుల్లో కనిపించగా, అక్కడ భద్రతా దళాలు వారిపై కాల్పులు కూడా జరిపాయి, కానీ అక్కడ్నుంచి కూడా వాళ్లు తప్పించుకున్నారు. ప్రస్తుతం ఉగ్రవాదులు మరలా ట్రాల్ శిఖరం, కోకెర్నాగ్‌లో ఉన్నట్లు భద్రతా దళాలు అనుమానిస్తున్నాయి

## పలుగు,పారా పట్టి ఇంకుడుగుంత తవ్విన కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం మే 03 (అక్షరం న్యూస్)**

బూర్గంపాడు తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పలుగు పారా పట్టి ఇంకుడు గుంత తవ్వారు. శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బూర్గంపాడు మండలం బూర్గంపాడులో గల తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా జల్ స%శీ%చెయ్ జెన్ భాగీ దారి లో ప్రతి ప్రభుత్వ కార్యాలయం, వసతి గృహాలు, ఆసుపత్రులు మరియు పాఠశాలల ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని చెప్పడమే కాకుండా వెంటనే పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణానికి పలుగు పారా పట్టి స్వయంగా కలెక్టర్ ఇంకుడు గుంతని తవ్వడం ప్రారంభించారు కలెక్టర్ వెంట ఉన్న స్థానిక సంస్థలు కలెక్టర్ విద్యా చందన మరియు అధికారులు తట్టలతో మట్టి ఎత్తిపోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇంకుడు గుంతల నిర్మాణానికి వేసవినే మంచి తరుణం అని, ఈ కాలంలో తవ్వకుంటే.. వర్షాకాలం నాటికి నీటిని భూమిలోకి ఇంకించవచ్చు. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ పట్టణాలు, గ్రామాల్లో ఇంట్లో ఇంకుడుగుంత తవ్వుకుంటే మంచిది అని అన్నారు.ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసిపట్టాలంటే ఇంకుడు గుంత తప్పని సరిగా నిర్మించాలి అన్నారు. ఇంకుడు గుంత యొక్క కొలతలు ఒకటి మీటర్ వెడల్పు ఒక మీటర్ పొడవు మరియు ఒక మీటర్ లోతు తో ఒక గుంటను తీసి అందులో అందుబాటులో దొరికే శిధిలాల వ్యర్థాలు మరియు చిన్న చిన్న రాళ్ళను నింపితే సరిపోతుందన్నారు.పాఠశాల ప్రాంగణం అంత పరిశీలించి పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా, పాఠశాల భవనం ఎక్కడైనా లీకేజీ ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఒక డార్మెటరీ హాలు మరియు రెండు తరగతి గదులు జన్మించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని సిపిఓ సంజీవరావు ను ఆదేశించారు. ఇంకా ఏమైనా పాఠశాలల్లో చేయవలసిన మరమత్తులు, పరిష్కరించాల్సిన సమస్యలను నివేదిక అందించాలని పాఠశాల తరపున ప్రారంభం నాటికి అన్ని సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పదవ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించినందుకు గాను ప్రిన్సిపల్ గీత జ్యోతిని కలెక్టర్ అభినందించారు. బూర్గంపాడు మండల పర్యటనలో భాగంగా తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర ఉన్నత పాఠశాల, మరియు జూనియర్ కాలేజ్, మొరంపల్లి బంజర లోని పిహెచ్ సి సెంటర్, నాగినేని ప్రోలు లోని హై స్కూల్, అంగన్వాడీ సెంటర్లను కలెక్టర్ స్వయంగా పలుగు, పారా పట్టి ఇంకుడు గుంతను తవ్వి అందరిని ప్రోత్సాహించారు .
అనంతరం కలక్టర్ నాగినేనిప్రోలు పంచాయతీలోని నర్సరీని పరిశీలించి లక్ష్మీపురంలోని ఉపాధి హామీ ద్వారా మునగ సాగును కూడా పరిశీలించి చాలా బాగుందని మెచ్చుకున్నారు. సారపాక లోని పాఠశాల పిల్లల ఏకరూప దుస్తుల తయారీ కేంద్రం ని పరిశీలించి మే నెల చివరి నాటికి ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాహశీల్దార్ ముజాహిద్, ఎంపీడీఓ జమలారెడ్డి ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పదవులకు గ్రీన్ సిగ్నల్. ,!

## దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రక్షాళన కార్యక్రమం జరుగుతోంది. బూత్, గ్రామ, మండల స్థాయి కమిటీలతో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీలను బలోపేతం చేయాలని కాంగ్రెస్ భావిస్తోంది.

ఓదెల/పెద్దపల్లి మే 03(అక్షరం న్యూస్)

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం విషయంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. చాలా కాలంగా కార్యవర్గం ఏర్పాటు విషయంలో అనేక చర్చలు జరిగిన తర్వాత అధిష్టానం కొన్ని పోస్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తాజా హస్తిన పర్యటనతో పార్టీ పదవుల విషయంలో కాంగ్రెస్ పెద్దలు స్పష్టత ఇచ్చారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా పార్టీ ప్రక్షాళన కార్యక్రమం జరుగుతోంది. బూత్, గ్రామ, మండల స్థాయి కమిటీలతో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీలను బలోపేతం చేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. అందుకోసం శాంపిల్‌గా గుజరాత్‌ను పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకోవాలని కాంగ్రెస్ నిర్ణయించింది.



పార్టీ నిర్మాణంలో భాగంగా రాష్ట్ర స్థాయిలో అనేక విభాగాలు ఉంటాయి. పీసీసీ చీఫ్ తర్వాత వర్కింగ్ ప్రెసిడెంట్‌లు, ప్రచార కమిటీ, ఏఐసీసీ ఇంప్లిమెంటేషన్ కమిటీ, జనరల్ సెక్రెటరీలు, ఉపాధ్యక్షులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు ఇలా పార్టీలో కీలకమైన పోస్టులు చాలా ఉంటాయి.

# ఖమ్మం ఎంపీ క్యాంపు కార్యాలయంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం వినతి పత్రం అందజేత..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 3 (అక్షరంన్యూస్)**

ఖమ్మం:తమ కులవృత్తిని కాపాడుకునేందుకు ప్రభుత్వ పరంగా సహకారం అందించాలని కోరుతూ.. నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక బాధ్యులు శనివారం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయానికి వచ్చి.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేశారు. కార్పొరేట్ శక్తుల వారు.. తమ ఉపాధిని దెబ్బతీసేలా సెలూన్ షాపులను ఏర్పాటు చేసుకుంటున్నారని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ దృష్టికి తీసుకెళ్తానని.. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# అన్ని ప్రాంతాల అభివృద్ధినే లక్ష్యం..

## రాష్ట్ర మంత్రి తుమ్మల, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి నగరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ..





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 3 (అక్షరంన్యూస్)**

అన్ని ప్రాంతాల అభివృద్ధినే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తో%శీ%దని
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు.శనివారం నగరంలోని 7వ డివిజన్ లో వరద కాలువ నిర్మాణానికి, 49వ డివిజన్ లో రూ. 50 లక్షలతో డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా సభల్లో.. మంత్రి తుమ్మల, ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళికా ప్రకారం.. విశాలమైన రోడ్లు, మెరుగైన డ్రైనేజీల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. తమ ప్రాంతాల్లోని ప్రజలంతా.. ఇలాంటి అభివృద్ధి పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆయా కార్యక్రమాల్లో.. మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, మాజీ మేయర్ డాక్టర్ పాపాలాల్, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, దొంగల సత్యనారాయణ, జిల్లా నాయకులు సాధు రమేష్ రెడ్డి, కమర్తపు మురళి, కొప్పుల చంద్రశేఖర్,
దీపక్ చౌదరి, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ శుభాకాంక్షులు తెలిపిన మాజీ ఎంపీ నామ..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 3 (అక్షరంన్యూస్)**

ఖమ్మం కార్పొరేషన్ శ్రీనివాస్ నగర్ కు చెందిన పాల్వాయి సీతారామారావు గారి నూతన గృహప్రవేశం నిన్న రాత్రి జరిగింది. ఈ సందర్భంగా శనివారం నాడు బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వారి నివాసానికి ప్రత్యేకంగా వెళ్లి వారి కుటుంబ సభ్యులకు నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. వారి కుటుంబం ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. నామ వెంట తాళ్లూరు జీవన్ కుమార్, మోరంపూడి ప్రసాదరావు, దనాల శ్రీకాంత్, వడ్డే లెనిన్ చౌదరి, గుడిపూడి సుధాకర్, తాళ్లూరు శ్రీనివాస్ చౌదరి, పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, సూతగాని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# 7 మంది మైనర్ డ్రైవర్ల తల్లిదండ్రులకు వేయి రూపాయలు జరిమానా విధించిన న్యాయస్థానం.. ట్రాఫిక్ ఏసీపీ

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 3 (అక్షరంన్యూస్)**

మైనర్లకు వాహనాల ఇచ్చినందుకు ఏడుగురు మైనర్ల తల్లిదండ్రులకు ఒక్కొక్కరికి వేయి రూపాయలు జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెల్లడించారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు.

ఇటీవల నగరంలో వాహనాల తనిఖీలు నిర్వహించగా.. వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్ల తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా గౌరవ శ్రీమతి బి. నాగలక్ష్మి (4 వ అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (స్పెషల్ మొబైల్) న్యాయమూర్తి జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు తెలిపారు. అదేవిధంగా మద్యం తాగి వాహనం నడిపిన మరో వ్యక్తి కి రెండు వేల ఐదు వందల రూపాయలు విధించినట్లు తెలిపారు.

కావున మైనర్ డ్రైవింగ్, డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు. మైనర్లు ఎవరూ కూడా వాహనాలు నడపవద్దని.. పట్టుపడితే శిక్షలు తప్పవని సూచించారు.

# నాణ్యతలేని ఆహార పదార్థాలు అమ్ముతున్న రెస్టారెంట్ కు 10000 జరిమానా





**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు శనివారం వివిధ చోట్ల తనిఖీలు నిర్వహించి నాణ్యత లేని ఆహార పదార్థాలు గుర్తించి ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్ లో శాన్వి ఫామిలీ రెస్టారెంట్ కు పది వేల రూపాయలు , నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తున్న చంద్రబాబు కాలనీలోని దేవేందర్ కిరాణా దుకాణానికి రెండు వేల రూపాయలు జరిమానా విధించారు. ఈ తనిఖీలలో సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. కాగా ప్రజారోగ్య విభాగం అధికారులు ఇలా తరచూ దాడులు చేస్తున్నప్పటికీ రెస్టారెంట్లు ఇంకా నాణ్యత లేని ఆహార పదార్థాలు అమ్మడం జరిమాన కడితే సరిపోతుందని తమ తీరు మార్చుకోకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ప్రజారాజ్య శాఖ అధికారులు నిత్యం దాడులు చేయాలని వార కోరుతున్నారు.

# కార్మికులకు ఎన్నో హక్కులు సాధించిన ఘనత ఐఎన్టియుసిది

## -పిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 03 అక్షరం న్యూస్:**

కార్మికుల పక్షాన పోరాడుతూ ఎన్నో హక్కులు సాధించిన ఘనత మన ఐఎన్టియుసిది అని ఆర్జి -3 డివిజన్ ఓసిపి-2 ఐఎన్టియుసి పిట్ సెక్రటరీ రామిడ్ల మనోహర్ అన్నారు. శనివారం ఐఎన్టియుసి 78 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఓసిపి 2 లో ఐఎన్టియుసి జెండా ఎగరవేయడం జరిగింది. సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ కార్మికుల సమస్యపై 78 సంవత్సరాలుగా నిరంతరం కార్మికుల పక్షాన పోరాడుతూ ఎన్నో హక్కులు సాధించిన ఘనత మన ఐఎన్టియుసిది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బేస్ వర్క్ షాప్ పిట్ సెక్రటరీ కెన్ చారి, సెంట్రల్ కమిటీ నాయకులు, ఎల్లంకి రామారావు, ఉయ్యాల కుమారస్వామి, మడ్డి రాజ్ కుమార్, భిక్షా నాయక్, ఆర్ జి త్రీ బ్రాంచ్ సెక్రెటరీ సందెల కుమార్, సేఫ్టీ కమిటీ మెంబర్ మండల రమేష్, మైన్స్ కమిటీ సభ్యులు బుచ్చన్న,సంపత్, గిరవేణి కొమరయ్య, రెసిడెన్షియల్ కమిటీ మెంబర్, బుద్దే సదానందం, తిరుపతి రెడ్డి, వర్క్ షాప్ ఇన్ చార్జెస్ వెంకన్న యాదవ్, అంజన్న, బత్తుల శంకర్, కందునూరి శ్రీనివాస్, భాస్కర్, అరుణ్ మరియు తదితర నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# కలెక్టర్ సందర్శన వేళలో మార్పు

## ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**మంగళవారం నుంచి శుక్రవారం వరకు కార్యాలయ పని దినాలలో సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు అందుబాటులో జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి , ప్రతినిధి మే -03 అక్షరం న్యూస్**



సమీకృత జిల్లా కలెక్టరేట్లో వివిధ సమస్యల పై ప్రజలు కలెక్టర్ ను నేరుగా కలిసే సందర్శిన వేళల్లో స్వల్ప మార్పు చేయడం జరిగిందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నుంచి శుక్రవారం వరకు కార్యాలయ పని దినాలలో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తాను అందుబాటులో ఉంటానని, వివిధ సమస్యలు, పనులు ఉన్న సందర్శకులు, ఫిర్యాదుదారులు, ప్రజలు ఆ సమయంలో నేరుగా తనను కలవోచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కు వివిధ సమస్యలపై దరఖాస్తులు సమర్పించాలనుకునే వారు లివిజిటింగ్ సమయంలోలి సమీకృత జిల్లా కలెక్టరేట్ కు రావాలని, మిగిలిన సమయాల్లో వచ్చి, వేచి ఉండి తమ సమయాన్ని వృధా చేసుకోవద్దని లిజిల్లా కలెక్టర్లి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# టౌన్షిప్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఒప్పందం ప్రకారం 1020 అలవెన్సులు ఇవ్వాలి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

జ్యోతి నగర్ టౌన్షిప్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఒప్పందం ప్రకారం 1020 రూపాయల అలవెన్స్ ఇంతవరకు ఇవ్వడం లేదని ఐఎఫ్టియు అనుబంధ పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మిక సంఘం ప్రధాన జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ బ్రాంచ్ కార్యదర్శి బి బుచ్చన్న రాష్ట్ర నాయకులు పి స్వామి ఎన్ టి పి సి రామగుండం ఎక్స్క్యూటివ్ డైరెక్టర్కు పత్రం సమర్పించారు. ఆగస్టు 2022లో జరిగిన ఒప్పందం ప్రకారం ఈ కాంట్రాక్టు కార్మికులకు ప్రతినెల ఇవ్వాల్సి ఉండగా ఇంతవరకు కాంట్రాక్టర్లు ఇవ్వడం లేదని వారు తెలిపారు ఈ విషయమై సంబంధిత అధికారులకు, హెచ్ఆర్ అధికారులకు ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేసిన ఎవరూ పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రతి నెల అలవెన్సులు చెల్లిస్తూ 16 నెలల ఏరియర్స్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు గత 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ప్రస్తుతం ఎన్టిపిసి ఇచ్చిన కొత్త టెండర్లలో కొంత మ్యాన్ పవర్ తగ్గించిందని దీంతో సదరు కాంట్రాక్టర్ కొంతమంది కార్మికులను తొలగిస్తామని చెప్తున్నాడని వారు తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులను యధావిధిగా ఉంచాలని ఒక్కరిని కూడా తొలగిస్తే వారి కుటుంబాలు రోడ్డున పడతాయని అన్నారు. కార్మికులను తగ్గించే టెండర్లు రద్దుచేసి తిరిగి యధావిధిగా పాత తరహాలోనే కొనసాగించాలని కోరారు.

# గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకి ధన్యవాదములు తెలిపిన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్



**జ్యోతి నగర్ ఎన్ టి పి సి మే3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ఏప్రిల్ 8 న బీసీ లకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఉభయసభల్లో చేసిన బిల్లుకుగవర్నర్ ఆమోదం తెలిపి రాష్ట్రపతికి పంపడంతో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కి బీసీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు గవర్నర్ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతలు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పున్న ప్రభాకర్ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ విజయశాంతి మాజీ ఎంపీలు వి.హనుమంతరావు , కేశవరావు , మధుయాష్కి గౌడ్, అంజన్ కుమార్ యాదవ్ , రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ మరియు ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు , కార్పొరేషన్ చైర్మన్ లు ,ఇతర ముఖ్య నేతలు కలిసి ధన్యవాదాలు తెలిపారు.

# కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తరలింపు వేగవంతం చేయాలి

**:: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర హమాలీలను ఏర్పాటు చేయాలి**

**ధాన్యం కొనుగోలు పురోగతి పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి మే 03 అక్షరం న్యూస్**



యాసంగి పంట కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు పురోగతి పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరం లిఫ్ట్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు జిల్లాలో 15 వేల క్వింటాళ్ల ధాన్యం కూడా లిఫ్ట్ చేయడం లేదని, అకాల వర్షాలు కురిస్తే అనవసరంగా నష్టం వస్తుందని, హమాలీల కొరత లేకుండా చూసి ఎప్పటికప్పుడు ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీల సమస్య అధికంగా ఉంటుందని, ప్రతి కొనుగోలు కేంద్రం, రైస్ మిల్లుల వద్ద అవసరమైన మేర హామీలీలు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నాణ్యతా ప్రమాణాలు పరిశీలించి కొనుగోలు చేయాలని, రైస్ మిల్లుల వద్ద ఎక్కడా కోత విధించవచ్చని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం అధికంగా ఉందని , గతంతో పోల్చితే దిగుబడి ముందుగానే వస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డి సి ఓ శ్రీ మాల, డి ఎ వో ఆదిరెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శిలారపు కళ్యాణ్ యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో భారీ చేరికలు

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి..!!



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని మార్కండేయ కాలనీలోయువకులు శిలారపు కళ్యాణ్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి హాజరై యువకులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ యువతలో బీజేపీ పట్ల పెరుగుతున్న ఆసక్తి గొప్ప విషయమని, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ అభివృద్ధికి అందరూ పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. బీజేపీ పార్టీ నిత్యం ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. పలువురు యువకులు బీజేపీ పార్టీ విధానాలు, అభివృద్ధి పథాలను చూసి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనగర్ మండల అధ్యక్షులు కోడూరి రమేష్ మరియు నాయకులు జక్కన బాలు ,జక్కుల ప్రవీణ్ - పద్మ ,అపర్ణ,పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు..

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల పంపిణీ

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 03 అక్షరం న్యూస్ :**



ఆర్జీ 3 ఏరియాలోని ఓసిపి-2 లో పనిచేస్తున్న కోరండ్ల లింగా రెడ్డి లత దంపతుల వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ మేము చేస్తున కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ,ప్రతికల ద్వారా చూసి స్పందించిడం జరిగింది. వీరి కుటుంబ పరిస్థితిని చిట్టంపల్లి మహేష్ ద్వారా లయన్స్ క్లబ్ టీంకి చెప్పగానే స్పందించి సహాయం చేసిన కోరండ్ల లత లింగారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు అలాగే సహాయం చేయడం వల్ల కలిగే ఆనందం మరే పనిలో కనిపించదు కాబట్టి ప్రతి ఒక్కరు తోచినంత సహాయం చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మొల్మురి శ్రీనివాస్, కల్వచర్ల మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య,మాజీ ఎంపీటీసీ కొట్టే సందీప్,చిట్టంపల్లి మహేష్,కొట్టే స్వామి,కంది మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సిబ్బంది బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వర్తించాలి..

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**పెద్దపల్లి ప్రతినిధి మే 3 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం పెద్దపల్లి పట్టణంలోని అన్ని వార్డుల ఆఫీసర్లతో వారి వారి వార్డు ల యొక్క స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు ప్రతి వార్డులో మంచినీటి సమస్య, శానిటేషన్, మరియ అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్న గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు గారు...ఈసందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా గారు మాట్లాడుతూ...మున్సిపల్ సిబ్బంది వార్డ్ ఆఫీసర్లు బాధ్యతాయుతంగా వారి యొక్క విధులు నిర్వర్తించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి రాజీవ్ యువ వికాసం ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు అనేక సంక్షేమ పథకాల సర్వే సక్రమంగా పూర్తి చేసి నిరుపేదలైనటువంటి ప్రతి ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని అలాగే వేసవికాలం దృష్ట్యా ప్రతి ఇంటికి నల్ల నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి ద్వార 30 కోట్ల రూపాయల నిధులను తీసుకురావడం జరిగింది అని ప్రతి వార్డులో సీసీ రోడ్లు,మురికి కాలువల నిర్మాణం,అమృత్ 2 ద్వార 25 కోట్ల రూపాయలతో నూతనంగా మంచి నీటి 70 సామర్థ్యం గల మూడు ట్యాంకులను నిర్మించడం,అన్నివార్డులో పైపు లైన్ల నిర్మాణం,ఆలాగే నిధులు 3.03 కోట్ల రూపాయలతో చందపల్లి,రాంపల్లి వద్ద డబల్ బెడ్ రూంల వద్ద అభివృద్ధి పనులు పూర్తి చేసుకోవడం జరుగుతుంది అని అన్నారు ప్రతి వార్డు ఆఫీసర్ మీయొక్క వార్డులో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే కమిషనర్ గారి దృష్టికి తీసుకవచ్చి సమస్య పరిష్కరించాలని అన్నారు... ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ గారు, వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప గారు,ఏఈ సతీష్,టౌన్ ప్లానింగ్ అధికారి వార్డు ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## మే 5 నుంచి మే 19 వరకు ఎలిగేడు మండలంలో

# రెవెన్యూ సదస్సులో నిర్వహణ

**....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**3 బృందాలతో ప్రతి గ్రామంలో 2 రోజుల పాటు రెవెన్యూ సదస్సుల నిర్వహణ**

**భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు వినియోగించుకోవాలి**

**ఎలిగేడు మండలంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, మే -03 అక్షరం న్యూస్!**

ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం పైలెట్ ప్రాజెక్టు కింద పెద్దపల్లి జిల్లాలోని ఎలిగేడు మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు మే 5 నుంచి మే 19 వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎలిగేడు మండలంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లిరాష్ట్ర ప్రభుత్వం పెద్దపెల్లి జిల్లాలోని ఎలిగేడు మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించిందని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ప్రత్యేక అధికారిగా ఉంటూ పర్యవేక్షిస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 3 బృందాలను ఏర్పాటు చేసి ప్రతి గ్రామ పంచాయతీ లో 2 రోజుల పాటు రెవెన్యూ సదస్సు జరిగేలా షెడ్యూల్ రూపొందించడం జరిగిందని అన్నారు.ఎలిగేడు తహసిల్దార్ ఎం.డి బషీరుద్దీన్ ఆధ్వర్యంలోని టీం -1 ఎలిగేడు గ్రామంలో మే 5,6 తేదీలలో, లాలపల్లి గ్రామంలో మే 7,8 తేదీలలో, నారాయణ పల్లి గ్రామంలో మే 9,12 తేదీలలో, శివ పల్లి గ్రామంలో మే 13,14 తేదీలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు.కలెక్టరేట్ సూపరింటెండెంట్ (తహసిల్దార్ క్యాడర్) బి.యక్కన్న ఆధ్వర్యంలో టీం-2 బుర్హాన్ మియాపేట గ్రామంలో మే 5,6 తేదీలలో, నర్సాపూర్ గ్రామంలో మే 7,8 తేదీలలో, సుల్తాన్ పూర్ గ్రామంలో మే 9,12 తేదీలలో, లోకాపేట గ్రామంలో మే 13,14 తేదీలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు.కలెక్టరేట్ నాయబ్ తహసిల్దార్ ధీరజ్ కుమార్ ఆధ్వర్యంలో టీం-3 దూళికట్ట గ్రామంలో మే 9,12 తేదీలలో, ర్యాకాదేవపల్లి గ్రామంలో మే 13,14 తేదీలలో , రాముల పల్లి గ్రామంలో మే 15,16 తేదీలలో, ముప్పిరి తోట గ్రామంలో మే 17,19 తేదీల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు.

భూ భారతి చట్టం ప్రకారం భూ సమస్యల పరిష్కారం పై ఎలిగేడు మండలంలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని, ఎలిగేడు మండలంలో భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాలలో డబ్బు చాటింపు ద్వారా ప్రచారం చేయాలని, రెవెన్యూ సదస్సుల అంశం ప్రతి ఒక్కరికి తెలిసేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్,ఎలిగేడు తాహసిల్దార్ బషీరొద్దీన్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు కోసం దరఖాస్తు ఎంపీడీవో

**ఓదెల/ పెద్దపల్లి మే 03(అక్షరం న్యూస్)**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా అనేక అభివృద్ధి పథకాలు ఉన్నాయని రైతులు వినియోగించుకొని అభివృద్ధికి తోడ్పడాలని ఎంపీడీవో టి తిరుపతి అన్నారు ఈ సందర్భంగా శనివారం మండల పరిషత్ కార్యాలయంలో అక్షరం ప్రతినిధితో మాట్లాడుతూ గతంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా 30% పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని అదే విధంగా ఇంకా రైతులు వినియోగించుకోవలసిన పనులు దాదాపు 22 గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేయవలసిన అభివృద్ధి పనులు ఉన్నాయని నూతనంగా . చెరువులలో ఫిష్ ప0డు అంటే చేపల పెంపకం మరియు మత్స్య పరిశ్రమకు ఆర్థిక సాయం అందించే విధంగా చేపల పెంపకానికి అవసరమైన వనరులు సమకూర్చడానికి చేపల వ్యాపారాన్ని ప్రోత్సహించడానికి మరియు మత్స్యకారులకు సహాయం చేయడానికి ఉపయోగపడుతుందని ఫిష్ పాండు విధానం



ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కేంద్రం కింద ఫిష్ ప%శీ%డు ఉపయోగపడుతుందని మహిళ మత్స్య రైతులకు 60 శాతం సబ్సిడీ అందుబాటులో ఉందని సాధారణ కేటగిరి చేపల రైతులకు 40 శాతం సబ్సిడీ అందుబాటులో ఉందని ఇక అదే విధంగా పంపాడు రైతుల పొలాల్లో నీటి నిలువ కోసం గుంతలు ఏర్పాటు చేసుకోవడం నీటి నిలువలను పెంచుకోవడం అదేవిధంగా హార్టికల్చర్ ద్వారా పండ్ల తోటలు పూల సాగు ఉద్యానవనం కూరగాయల సాగు చేసుకొనుటకు అవకాశం ఉందని అదేవిధంగా రైతులు పొలం గట్లపై కొబ్బరి చెట్లు నాటుకోనేందుకు అవకాశం ఉందని అదేవిధంగా రైతులు వ్యవసాయ క్షేత్రాల కు వెళ్లే రహదారుల నిర్మాణం కోసం మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మాణం చేసుకోవడం కోసం అవకాశాలు ఉన్నాయని రైతులంతా దీనిపై దృష్టి సారించి కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు రైతులు గ్రామాలలో ఉన్న యువకులు ఈజీఎస్ ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు తో ఉపాధి పొందవచ్చని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎంపీడీవో టీ తిరుపతి కోరారు.

# గోవర్ధనగిరి భజన మండలికి తృతీయ బహుమతి

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మే 03:**

హైదరాబాద్ ముచ్చింతలో జరిగిన శ్రీ రామానుజ 1008వ జయంతి సందర్భంగా నిర్వహించిన భజన పోటీలలో మండలంలోని గోవర్ధనగిరికి చెందిన అధ్యాత్మిక రాధాకృష్ణ భజన మండలి పాల్గొని తృతీయ బహుమతి అందుకుంది. శ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ప్రశంస పత్రాలు అందుకొని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముచ్చింతల నుంచి అందిన ఆహ్వాన మేరకు గురు, శుక్రవారంలో జరిగిన భజన పోటీలలో అత్యంత భక్తి శ్రద్ధలతో భజనలు చేసి తృతీయ బహుమతి పొందడంతో పాటు మన్ననలు పొందినట్లు తెలిపారు.



## మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్ నిర్వహణ



**పెద్దపల్లి రూరల్ మే 3 అక్షరం న్యూస్**

మదర్ థెరిస్సాఇంజనీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్మెంట్స్ నిర్వహించారు. ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ అయినటువంటి అక్రూంట్ ఐటి సొల్యూషన్స్ వారు కళాశాలను సందర్శించి క్యాంపస్ సెలెక్షన్స్ ను నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్నటువంటి విద్యార్థులు సుమారు 150 మంది హాజరయ్యారు అందులో 45 మంది విద్యార్థులు రాత పరీక్షలో సెలెక్ట్ అయ్యారు. వీరికి సోమవారం నాడు టెక్నికల్ రౌండ్ నిర్వహించి ఎంపిక చేసుకుంటామని కంపెనీ వారు తెలియజేశారు. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ గారు మాట్లాడుతూ తమ కళాశాలలో మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యధునిక ప్రయోగశాలలు మరియు మౌలిక సౌకర్యాలు ఉద్యోగ సాధనలో ఎంతగానో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ ఏ. నవత గారు మాట్లాడుతూ అక్రూంట్ ఐటీ సొల్యూషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు మరియు తమ కళాశాలలో వంద శాంతం ప్లేస్మెంట్స్ లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్ గారు మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థుల యొక్క నైపుణ్యం పెంపొందించడంలో పాటు క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ లు నిర్వహించి అధిక సంఖ్యలో ఉద్యోగ నియామకాలలో ముందున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పదిలో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 03 అక్షరం న్యూస్:**



రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదోతరగతి ఫలితాల్లో రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని( జడ్పీఎస్ఎస్) ప్రభుత్వ పాఠశాల విద్యార్థి భీమని సంజన (538) మార్కులు సాధించి మంచి ప్రతిభ కనబరిచింది.ప్రభుత్వ పాఠశాలలో చదివి 10వ తరగతిలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించడం అనేది చాలా గొప్ప విషయం. కష్టపడి చదివి అంకితభావంతో ఉండడం తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు గర్వకారణం.సాధారణ ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని సంజనను రత్నాపూర్ గౌడ సంఘం నాయకులు నగునూరి సతీష్ పలువురు గ్రామస్తులు అభినందించారు.

## కృత్రిమ మేధ వినియోగిస్తూ ఆవుల ఆరోగ్య పరిరక్షణకు కృషి

**...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి , మే -03 అక్షరం న్యూస్**

కృత్రిమ మేధా సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ ఆవుల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కృత్రిమ మేధ వినియోగిస్తూ ఆవుల ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యల పై లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.కృత్రిమ మీద వినియోగిస్తూ ఆవుల ఆరోగ్య పరిరక్షణ అంశం పై తీసుకునే చర్యల గురించి నీర్ ఇంటరాక్టివ్ సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ కు వివరించారు .ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పెద్దపల్లి జిల్లాలోని కమాన్ పూర్, రామగిరి, మంథని ,ముత్తారం మండలాల్లో ఉన్న ఆవుల ఆరోగ్య పరిరక్షణకు ప్రయోగాత్మకంగా కృత్రిమ మేధ ను వినియోగించుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 4 మండలాల్లో ఉన్న ఆవుల వివరాలు, వాటి యజమాన్య రైతుల వివరాలు సేకరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆవులను పరిశీలించి కృత్రిమ మేధను వినియోగిస్తూ ఆవులకు వచ్చే గాలికుంట, లంగ్ ఇన్ఫెక్షన్ మొదలగు రోగాలను ముందుగానే గుర్తించి అవసరమైన చికిత్స అందజేయడం ద్వారా ఆవుల సంరక్షణకు బాటిల్ వేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శంకర్,మీరు ఇంటరాక్టివ్ సంస్థ సీఈఓ జయశంకర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి లో ఘనంగా ఐఎన్టీయూసీ78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 3 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

ఎన్ టి పి సి గుర్తింపు యూనియన్ ఐ ఎన్ టి యు సి అనుబంధ ఎన్ టి పి సి మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం టౌన్షిప్ లోని యూనియన్ కార్యాలయంలో 78వ ఐ ఎన్ టి యు సి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి రాజేశ్వర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి బాబర్ సలీం పాషా ఏజీఎం హెచ్ఆర్ విజయ్ కుమార్ సిగ్ధర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఐఎన్టియుసి పతాకాన్ని విజయ్ కుమార్ ఎగురవేశారు. అనంతరం సెంట్రల్ ఎంపీసీ నెంబర్ వాబర్ సలీం పాష మాట్లాడుతూ 78 సంవత్సరాలుగా ఐఎన్టీయూసీ భారత దేశంలో కార్మిక రంగ హక్కుల కోసం పనిచేస్తుందని అన్నారు. అనేక రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ఎన్నో హక్కులను సాధించి పెట్టిందని గుర్తు చేశారు. జాతీయ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు సంజీవరెడ్డి నాయకత్వంలో కార్మిక వర్గానికి అనేక లాభాలు చేకూర్చిపెట్టారని అన్నారు. యజమాన్యాలతో చర్చించి ఒప్పందాలు చేయించడంలో ఐఎన్టీయూసీ ని మించిన యూనియన్ లేదని అన్నారు. పరిశ్రమలు బాగుండాలి కార్మికులు బాగుండాలి అనే లక్ష్యంతో యూనియన్ పని చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కృష్ణయ్య సంధినేని గోపాలరావు రమేష్ కే వెంకటరెడ్డి కొలిమి వెంకటస్వామి మహబూబా అలీ ఖాన్ ఎన్టిపిసి అధికారి ఆదేశ్ పాండే తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధీ కూలీలకు టోపీలు, వాటర్ బాటిళ్ల పంపిణీ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మే 03:**
వేసవి తాపాన్ని తట్టుకోవడానికి ఉపాధీ కూలీలకు 150 టోపీలతో పాటు 200 ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లను హైదరాబాద్ కు చెందిన చారిటబుల్ ట్రస్టు మేనేజర్ ఉరే ప్రమీల పంపిణీ చేసిన సంఘటన మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా ఉపాధీ కూలీలు ట్రస్టు మేనేజర్ ప్రమీలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ విజయలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ కుంట రవి, నర్రా మల్లారెడ్డి, పరిపూర్ణచారి, బండి కిష్టయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి...

### బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 2 /వైరా ( అక్షరంన్యూస్)**
అకాలవర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలనీ వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారీ వర్షానికి మండలాలలో పలు గ్రామంలో వరి ధాన్యం, మక్కలు, మామిడి తోటలు దెబ్బతినడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులకు ఎకరానికి 20వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించాలని కోరారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు ఇబ్బందులు తప్పడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం సరైన సమయంలో దాన్యం కొనుగోలు చేయకపోవడంతో కల్లాల దగ్గర ఉన్న ధాన్యం అకాల వర్షాలతో తడిసి ముద్దయిందని రైతులు వాపోతున్నారని,. రైతులను పట్టించుకునే నాధుడే లేడని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ధాన్యం కొనుగోలు చెయ్యాలని డిమాండ్ చేశారు. గాలి వానతో ఇండ్ల పైకప్పులు లేచిపోయి నిరాశ్రయులైన ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. లేనిపక్షంలో రైతులతో కలిసి మండల కేంద్రంలో ఆందోళన చేపడతామని తెలిపారు.

## ప్రమాదవశాత్తు మరణించిన తాపీ మెస్త్రి కోగెస్ సునాని కుటుంబానికి నాలుగు లక్షలు పరిహారం చెల్లింపు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం కార్పొరేషన్ పరిధిలోని రెండోవ డివిజన్ పీకే రామయ్య కాలనీ కి చెందిన 45 సవత్సరాల కోగేస్ సునాని తాపీ మెస్త్రి పర్మనెంట్ టౌన్షిప్ లో పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తూ శుక్రవారం రోజున మరణించారు కోగేస్ సునాని మరణ వార్త తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకున్న ఎన్టీపీసీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అసిఫ్ పాషా రెండోవ డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ బాధిత కుటుంబ సభ్యులని కలసి ప్రమాదం ఎలా జరిగిందని వివరాలు తెలుసుకొని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు ఫోన్ ద్వారా సంఘటన గురించి తెలిపినట్లు అసిఫ్ పాషా తెలిపారు ఎమ్మెల్యే గారి చుచన మేరకు సంబంధించిన కాంట్రాక్టర్ ను మరియు ఎన్టీపీసీ అధికారులను పిలిపించి బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చెయ్యగా ఎన్టీపీసీ అధికారులు మరియు ఐఎన్టియుసి జాతీయ నాయకులు బాబర్ సలీమ్ పాషా, కాంట్రాక్టర్ అసోసియేషన్ వారి సమక్షంలో చర్చలు జరిపి సంబంధించిన కాంట్రాక్టర్ నుండి నాలుగు లక్షల రూపాయలతో పాటు ఇన్సూరెన్స్ పది లక్షల రూపాయలు,మరియు మృతిని కొడుకు కు ఎన్టీపీసీ లొకేషన్ లో ఉద్యోగం ఇస్తామని ఒప్పందం కుదిరిందని ఎన్టీపీసీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అసిఫ్ పాషా తెలిపారు ఈ చర్చలో పాల్గొన్నా ప్రతి ఒక్కరికి బాధిత కుటుంబం తరుపు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అసిఫ్ పాషా ఈ కార్యక్రమంలో నాయకులు చెందర్ ముచ్చకుర్తి రమేష్ తో పాటు కార్మిక నాయకులు పాల్గొన్నారు.

# కుల గణన నిర్ణయం అద్వితీయం.. అమోఘం

### కేంద్ర ప్రభుత్వానికి బీసీ వర్గాలు రుణపడి ఉంటాయి..బిసి జెఎసి అధ్యక్షులు పాల్వంచ రామారావు

### పూలే-అంబేద్కర్ అధ్యయనవేదిక కృతజ్ఞతా సమావేశం.. ముఖ్య అతిధిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి

### పకడ్భందీగా కార్యాచరణ చేసి.. అందరికీ సామాజిక న్యాయం జరిగేలా చూద్దాం.. నెల్లూరి



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 3 (అక్షరంన్యూస్)**
భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కుల గణన నిర్ణయం అద్వితీయం, అమోఘమని బీసీ జెఎసి అధ్యక్షులు పాల్వంచ రామారావు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ కేబినెట్ రాబోయే జనగణనలోనే కుల గణనను కూడా పూర్తి చేయాలని నిర్ణయించిన సందర్భంగా గత రెండు రోజులుగా ఉమ్మడి
ఖమ్మం జిల్లా ఓబీసీ వర్గాలు మోడీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సంబురాలు నిర్వహించుకుంటున్నాయి. అందులో భాగంగా పూలే-అంబేద్కర్ అధ్యయన వేధిక ఆధ్వర్యంలో ఓబీసీ కులాలకు చెందిన పలువురు నేతలు మోడీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపేందుకు ఖానాపురంలోని సంఘం కార్యాలయంలో శనివారం అత్యవసరంగా సమావేశమయ్యాయి. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ దగాకోరు కాంగ్రెస్ ఓటు రాజకీయం చేస్తూ ఇంతకాలం కుల గణన ప్రస్తావన లేకుండా కుట్రపూరితంగా వ్యవహరించిందని ఆరోపించారు. బీహార్ ఎన్నికల కోసమే బీజేపీ కుల గణనను ముందుకు తెచ్చిందని ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ నేతలు ఇప్పటికే ఆరాష్ట్రంలో కుల గణన జరిగిన విషయాన్ని తెలుసుకోవాలని, నోటికొచ్చినట్లు మాటలు జారితే ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. కేవలం ముస్లింల ఓటు బ్యాంకు కోసమే కాంగ్రెస్ ఇంతకాలం కుల గణనను విస్మరించిందని, ఇప్పుడేదో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతోనే ఈ ప్రక్రియ ప్రారంభమైందంటూ.. అందుకు రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు పాలాభిషేకాలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఏప్రభుత్వంలో ప్రజలు ఎలాంటి మేలు జరుగుతుందనే విషయాన్ని అందరూ గమనిస్తున్నారని, మాయ మాటలు చెప్పినంత మాత్రాన అబద్ధాలు నిజాలు కావాలని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, తమిళనాడు సహ ఇన్‌ఛార్జ్, మాజీ శాసనమండలి సభ్యులు పొంగులేటి సుధాకర్‌రెడ్డిలకు బిజెపి ఖమ్మం జిల్లా తరుపున కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కుల గణనకు సహకరించడం ద్వారా ఓబీసీ కులాలకు సామాజిక న్యాయం కోసం తోడ్పాటునందించాలని ఈ సందర్భంగా కుల సంఘాలను కోరారు. అనంతరం బిసి జెఏసి అధ్యక్షులు పాల్వంచ రామారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని ఓబీసీ కుల సంఘాలు స్వాగతిస్తున్నాయని, ఇంతటి బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. కుల గణనకు తమ తోడ్పాటు ఖచ్చితంగా ఉంటుందని, ఎవరైనా అడ్డుపడితే బీసీ జెఏసీ తరుపున పోరాటాలు



చేయడానికైనా సిద్ధమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మద్ధతు ప్రకటించిన పాల్వంచ రామారావుకు బిజెపి జిల్లా అధ్యక్షులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య యాదవ్, ఓబీసీ మోర్చా ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖా సత్యనారాయణ, బిజెపి సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు, పూలే-అంబేద్కర్ అధ్యయన వేదిక నాయకులు టివి.రాజు, బివి.రాఘవులు, పెరుగు వెంకట రమణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### గుత్తికొండ వినోద్‌ను పరామర్శించిన మార్పు

# స్వచ్ఛంద సంస్థ అధ్యక్ష కార్యదర్శులు..

### మార్పు స్వచ్ఛంద సంస్థ తరపున 10 వేలు సహాయం అందజేత ..గుత్తికొండ వినోద్ కుటుంబానికి న్యాయం చేయాలి..

### సిపిఐ(ఎం) సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి.

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 2 /వైరా (అక్షరంన్యూస్)**
ముగ్గురు ప్రాణాలను బలి తీసుకున్న గ్యాస్ సిలిండర్ లీకేజీ దుర్ఘటన బాధితుడు గుత్తికొండ వినోద్ కుమార్ కుటుంబానికి తగిన న్యాయం చేయాలని సిపిఐ(ఎం) సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. ఇటీవల తల్లడ మండలం పాత మిట్టపల్లి గ్రామంలో గ్యాస్ సిలిండర్ లీకై మంటలు వ్యాపించడంతో గుత్తికొండ వినోద్, నాయనమ్మ సుశీల, ఇద్దరు కుమారులు వరుణ్, తరుణ్, ఇద్దరు మేనకోడళ్ళు లింసి, ప్రిన్సి మొత్తం ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో నాయనమ్మ సుశీల, ఇద్దరు కుమారులు వరుణ్, తరుణ్ ముగ్గురు చికిత్స పొందుతూ మరణించారు. ఇద్దరు మేనకోడళ్ళు లింసి, ప్రిన్సి హైదరాబాద్ఉస్మానియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. వారి పరిస్థితి ఇంకా విషమంగానే ఉన్నది. హాస్పిటల్ ఖర్చులు భరించలేక గుత్తికొండ వినోద్ ఇంటి వద్దనే చికిత్స పొందుతున్నాడు. సిపిఐ(ఎం) బృందంసత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, తల్లడ మండలం కార్యదర్శి ఐనాల రామలింగేశ్వరరావు, సీనియర్ నాయకులు ఇందొాజు సత్యమూర్తి, షేక్ అక్బర్, కళ్యణపు కృష్ణయ్య శనివారం పాత మిట్టపల్లి గ్రామం వెళ్ళి తీవ్ర గాయాలతో ఇబ్బంది పడుతున్న గుత్తికొండ వినోద్ ను పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్ష కార్యదర్శులు గుడిమెట్ల మోహన్ రావు రజిత 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత మాట్లాడుతూ గ్యాస్ కంపెనీ నిర్లక్ష్యం ముగ్గురు ప్రాణాలను బలి తీసుకుందని, ఇంకా ఇద్దరు పిల్లలు పరిస్థితి విషమంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన దుర్ఘటనకు గ్యాస్ కంపెనీ పూర్తి బాధ్యత వహించాలని, బాధితులకు ఇన్సూరెన్స్ డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు మరలా జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వినోద్ భార్య రేవతి, అమ్మ నిర్మల, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





# వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి

### వైద్యాధికారి డాక్టర్ సాయబేజి ఖాన్



**ఓదెల/ పెద్దపల్లి మే 03 (అక్షరం న్యూస్)**
ఎండలు తీవ్రమైతున్న తరుణంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మండల ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల ప్రధాన వైద్యాధికారి డాక్టర్ సాయబేజి ఖాన్ సూచించారు సందర్భంగా ప్రాథమిక వైద్య కేంద్రంలో అక్షరం ప్రతినిధితో
ప్రధాన వైద్య అధికారి డాక్టర్ సాయబేజికాన్ మాట్లాడుతూ ప్రజలకు సీజనల్ వ్యాధుల్లో భాగంగా గత పది రోజుల నుంచి వేడి గాలులతోపాటు ఎండ తీవ్రత బాగా ముదురుతున్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బయటకు వెళ్ళేటప్పుడు ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రయాణాలు. రైతులు వ్యవసాయ పనుల కు బయటకు పోకుండా, తప్పని పరిస్థితుల్లో బయటకు వెళ్లినచో ఎండ దెబ్బ తగలకుండా తల రుమాలు, గొడుగు, టోపీ లతోపాటు తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని మరియు త్రాగు నీరు తప్పనిసరిగా వెంట తీసుకువెళ్లాలని సూచించనైనది. ఒకవేళ వడదెబ్బ తగిలిన వ్యక్తికి జ్వరము, తల తిరగడం లక్షణాలతో పాటు చెమట రూపంలో అధికంగా చెమట నీరు బయటికి పోవడం వల్ల అపస్మారక స్థితిలోకి వెళ్లే ప్రమాదం ఉండడం వలన తక్షణమే సమీపంలోని ప్రభుత్వ దావకానకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గాని, ఆరోగ్య ఉప కేంద్రంలో గాని వెళ్లి లేదా దగ్గర్లోనే ఆశ దగ్గరికి వెళ్లి ఓ ఆర్ ఎస్ ద్రావణం సేవించడం వల్ల వడదెబ్బ నుండి రక్షించుకోవాలని, అధిక వేడిగాలతో ప్రజలు అనారోగ్యం పడే అవకాశం ఉండడం వల్ల కొబ్బరి నీళ్లు కొంచెం కొంచెం గా తాగాలని, నిమ్మరసం,మజ్జిగ, చెరుకు రసం వంటి పానీయాలు తీసుకోవాలని, గంటకు ఒక ఒక గ్లాస్ చొప్పున మంచి నీరు తీసుకోవడం వల్ల, ఎయిర్ కూలర్, ఏసీలు వాడడం వల్ల వేడి గాలుల నుంచి వడదెబ్బ నుంచి రక్షించుకోవచ్చు అని తెలియజేసినారు. ఒకవేళ వడదెబ్బ తగిలిన తక్షణమే 108 అంబులెన్స్ కు సమాచారం అందించి చికిత్స తీసుకోవాలని ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు విషయంలో కుటుంబ సభ్యులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి వ్యక్తులను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు ఎండ దెబ్బ తగిలిన వ్యక్తులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి చికిత్స చేయించుకోవాలని సూచించారు.

# విజయవంతంగా జరిగిన ఉచిత మెడికల్ క్యాంపు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 2 (అక్షరంన్యూస్)**
ప్రభుత్వ రంగంలో వైద్య సేవలను పెంచాలని విద్యా, వైద్యం రంగాలను పూర్తిగా ప్రభుత్వ పరం చేయాలని ప్రముఖ డాక్టర్ సి భారవి,బివికె ట్రస్ట్ మేనేజర్ వై శ్రీనివాసరావు కోరారు. శనివారం మంచికంటి పంక్షన్ హల్ లోసిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, బోడేపూడి విజ్ఞాన కేంద్రం ( బివికె) ఆధ్వర్యంలో జరిగిన జరిగిన నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపులో వారు మాట్లాడారు. రాబోయే కాలంలో ప్రతినెల ఒక స్పెషలిస్ట్ డాక్టర్ తో ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని, ప్రతి నెలా వేలాది రూపాయలు విలువ చేసే టెస్ట్ లు, మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వైద్య రంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో అధిక నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి మనిషి ఆరోగ్యంగా వుండాలంటే సరియైన ఆహారం తీసుకోవాలి అని, అలాగే వ్యాయామం కూడా జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలి అని కోరారు. తిరిగి వచ్చే నెల జూన్ 7న మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బోడెపుడి విజ్ఞాన కేంద్రం బివికె జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు తెలిపారు. బీపీ , షుగర్ , చెవి ముక్కు, గొంతు మరియు దంత వైద్య సేవలు అందించి నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు. గత ఏడు సంవత్సరాలుగా ఖమ్మం నగరంలో నడుస్తున్న ఏకైక మెడికల్ క్యాంప్ ఇదే అని వారు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ రావెళ్ల రంజిత్, డాక్టర్ కొల్లి అనుదీప్, డాక్టర్ జి.రాజేష్ , దంత వైద్యులు డాక్టర్ రష్మీ దుర్గ. , డాక్టర్ జెట్ల రంగారావు., డాక్టర్ పి సుబ్బారావు వైద్య సేవలు అందించారు. మెడికల్ క్యాంపు నిర్వాహకులు సిపిఎం నాయకులు ఎం సుబ్బారావు మాదినేని రమేష్ బోడపట్ల సుదర్శన్ జే వెంకన్న బాబు పి వాసు, శెట్టి రవీందర్, గుమ్మడి భిక్షం, శ్రీమన్నారాయణ వాసిరెడ్డి వీరభద్రం సామినేని నాగేశ్వరరావు పుల్లయ్య, పగడాల నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు




# భయంగా ఉంది బతకాలని లేదు..

**పరీక్షల్లో మార్కులు తక్కువొస్తే అమ్మానాన్న తిడతారేమో! ఫెయిల్ అయితే అందరూ హేళన చేస్తారని బాధగా ఉంది**

**టెలీమానస్‌కు ఫోన్‌చేసి గోడు చెప్పుకుంటున్న స్టూడెంట్స్**

**మనోధైర్యం నింపి, విద్యార్థులను కాపాడుతున్న వైద్యులు**

**విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు 14416 లేదా 1800-891-4416కు కాల్ చేయాలని సూచన**



హైదరాబాద్: (అక్షరంన్యూస్)
కేశంపేటలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం విద్యార్థి రెండు సబ్జెక్టుల్లో ఫెయిల్ కావడంతో మానసికంగా కుంగిపోయి ఆత్మహత్య చేసుకున్నాడు. హైదరాబాద్‌లోని నారాయణ కాలేజీలోని బైపీసీ మొదటి సంవత్సరం విద్యార్థిని ఫలితాలు చూసిన తర్వాత మానసిక ఒత్తిడికి గురై ఉరివేసుకుని అత్మహత్య చేసుకుంది. మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేటలో విద్యార్థిని ఇంగ్లిష్ ప్రాక్టికల్ పరీక్షకు హాజరుకాకపోవడం వల్ల ఫెయిల్ కావడంతో ఆవేదనకు గురై తనువుచాలించింది. ఇలా.. ఇంటర్మీడియట్ ఫలితాలు రాష్ట్రవ్యాప్తంగా పలువురు విద్యార్థుల తల్లిదండ్రులకు తీరని విషాదాన్ని నింపాయి. గొప్ప చదువులు చదివి ప్రయోజకులు అవుతారని కలలుగన్న ఆ కన్నవారికి శోకాన్ని మిగిల్చారు. ఫలితాలు విడుదలైన కొన్ని గంటల్లోనే రాష్ట్రవ్యాప్తంగా ఆరుగురు విద్యార్థులు విగతజీవులయ్యారు. చదువే ప్రాణంగా ఎక్కువ మార్కులే లక్ష్యంగా ఏడాదంతా కష్టపడి చదివిన వాళ్లకు మార్కులు తగ్గడం, ఫెయిల్ కావడం వల్ల తల్లిదండ్రులు మందలి స్తారని, ఇరుగుపొరుగువాళ్లు హేళన చేస్తారని భావించి మానసిక ఒత్తిడికి గురై తనువుచాలిం చారు. పరీక్షల పరుగులో అలసిన విద్యాకుసు మాలు.. మానసిక సమస్యలతో బాధపడేవారికి కౌన్సిలింగ్, వైద్యం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం టెలిమానస్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నది. ఇందులోభాగంగా తెలంగాణకు సంబంధించి ఎర్రగడ్డ మానసిక వైద్యశాల నోడల్ ఏజెన్సీగా ఉంది. ఆత్మహత్యల నివారణే లక్ష్యంగా ఏర్పడిన టెలీమానస్ విద్యార్థులకు మరింత అండగా నిలుస్తున్నది. సాధారణ సమయంలో టోల్‌ఫ్రీ నం 14416 లేదా1800-891-4416కు రోజుకు 200 ఫోన్‌కాల్స్ వస్తే అందులో సుమారు 20కాల్స్ విద్యార్థులవే ఉంటున్నాయి. చదవలేకపోతున్నామని, పరీక్షల పట్ల ఒత్తిడికి గురవుతున్నామని ఆవేదనను పంచుకుం టున్నారు. ప్రధానంగా పరీక్షల్లో మార్కులు తక్కువొస్తే అమ్మానాన్న తిడతారేమోనని, ఫెయిల్ అయితే అందరూ హేళన చేస్తారని బాధగా ఉందని చెప్పుకుంటున్నారు. కొందరైతే తీవ్ర ఆందోళనకు గురై భయంగా ఉంది బతకాలని లేదు! అని చెప్తున్నారు. ఇలా పరీక్షల ఫలితాలు విడుదలైన నేపథ్యంలో విద్యార్థుల కాల్స్ సుమారు 40 వరకు ఉంటున్నాయి. అలాంటి వారి సమస్యలను వైద్యులు, మానసిక నిపుణులు ఓపికతో విని, తగిన పరిష్కారం చెప్తున్నారు. ఇక్కడ 20 మంది టెలికౌన్సిలర్లు, ఇద్దరు సైకియాట్రిస్ట్‌లు, ఓ సైకాలజిస్ట్ అందుబాటులో ఉంటారు. బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతూ ఒత్తిడి, ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనల నుంచి పూర్తిస్థాయిలో బయటికి తీసుకొస్తున్నారు. తల్లిదండ్రుల్లోనే మార్పు రావాలి.. తల్లిదండ్రులు తమ పిల్లలను గొప్పగా చూడాలని ఆశపడుతారు. పిల్లల ఇష్టాయిష్టాలతో సంబంధం లేకుండా తల్లిదండ్రుల ఇష్టాలను వారిపై బలవంతంగా రుద్దుతున్నారు. నేటి రోజుల్లో చాలామంది తల్లిదండ్రులు మార్కులు తక్కువొస్తే మందలించేవారే తప్ప, ధైర్యం చెప్పే వారు అరుదుగా ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల వల్లే విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. ఈ ఒత్తిడి పట్టణాల్లో అధికంగా ఉంది. ప్రతీ విద్యార్థిలో ప్రతిభ దాగి ఉంటుంది. ఆ ప్రతిభను వెలికి తీయడంలో 70 శాతం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విఫలమవుతున్నారు. విద్యార్థులు ఆనందంగా జీవించండి. జీవితం చాలా అందమైంది. మార్కులు, ర్యాంకులకోసం ప్రాణాలు తీసుకోకండి. మీరు చదివిన దాంట్లో ఎంత గుర్తుంటే అంతే రాయండి. ఫెయిల్ అయినా తిరిగి మళ్లీ విజయం సాధించే వరకు ప్రయత్నించండి. మానసికంగా కుంగిపోతే వెంటనే టెలీమానస్‌ను సంప్రదించండి. తల్లిదండ్రులు పిల్లలకు ధైర్యం చెప్పండి.

# మొత్తం మార్కుల్లేకుండా పది మెమోలు

**సీజీపీఏ కూడా ముద్రించని ఎస్సెస్సీ బోర్డు**

**దీంతో మెరిట్‌ను తేల్చడం కష్టమే**

**గందరగోళంగా ప్రభుత్వ నిర్ణయాలు**

**సమస్యలొస్తాయంటున్న టీచర్లు**

**షార్ట్, లాంగ్ మెమోలోనైనా స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి**



హైదరాబాద్: (అక్షరంన్యూస్)
పదో తరగతి మెమోల విషయంపై ప్రభుత్వ నిర్ణయం వివాదాస్పదమయ్యే అవకాశం కనిపిస్తున్నది. అనేక సమస్యలు తెచ్చిపెట్టే అవకాశాలున్నాయి. ఈ సారి పదో తరగతి మెమోలను మొత్తం మార్కుల్లేకుండానే ముద్రిస్తున్నారు. అంతేకాదు.. మొత్తం కుమ్యులేటివ్ గ్రేడ్ పాయింట్ యావరేజ్ (సీజీపీఏ)ను కూడా ముద్రించలేదు. కేవలం సబ్జెక్టులవారీగా సాధించిన మార్కులు, సబ్జెక్టులవారీగా గ్రేడ్లు మాత్రమే కేటాయించారు.

మొదటి నుంచి గందరగోళమే..పదో తరగతి విషయంలో సర్కారు నిర్ణయాలు మొదటి నుంచి వివాదాస్పదమవుతున్నాయి. మొదట ఇంటర్నల్స్‌ను రద్దు చేశారు. గ్రేడ్లు ఉండవు మార్కులు మాత్రమే ఇస్తామన్నారు. విద్యాసంవత్సరం మధ్యలో ఈ నిర్ణయం తీసుకోవడం.. అప్పటికే కొన్ని ఇంటర్నల్స్ పరీక్షలు నిర్వహించడంతో అప్పటికప్పుడు నిర్ణయం మార్చుకుని 2024-25కు ఇంటర్నల్స్ ఉంటాయి..

గ్రేడ్లు ఉండవు.. కేవలం మార్కులే కేటాయిస్తామన్నారు. మెమోలను ఎలా ముద్రించాలన్న అంశంపైనా తేల్చలేదు. ఫలితాలకు రెండు రోజుల ముందే స్పష్టత ఇచ్చారు. మళ్లీ గ్రేడ్లు ఉంటాయని సెలవిచ్చారు. ఇప్పుడు మొత్తం మార్కులు, టోటల్ సీజీపీఏను ముద్రించలేదు. మొత్తం మార్కులను ఎప్పుడైనా కూడుకోవచ్చు. కానీ సీజీపీఏను కూడటం చాలా సమస్యగా మారే అవకాశముంది. ఇదే విషయంపై ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావును ఆరా తీయగా, 'మెమోలపై మొత్తం మార్కులు, మొత్తం సీజీపీఏను తాము ముద్రించడం లేదు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ఆధారంగానే మెమోలను మేం తయారుచేస్తున్నాం. మొత్తం మార్కులు కావాల్సినప్పుడు కూడి ఎన్ని మార్కులొచ్చాయో తెలుసుకోవచ్చు' అంటూ వివరణ ఇచ్చారు.ఏదో ఒకటి ముద్రించాలి:.దో తరగతి మెమోలపై మొత్తం మార్కులో లేక.. మొత్తం సీజీపీఏలో ఏదో ఒకటి ముద్రించాలని ఉపాధ్యాయ సంఘాల నేతలు కోరుతున్నారు. మార్కులు, సీజీపీఏ ముద్రించకపోవడంతో అస్పష్టత నెలకొన్నదని, గందరగోళ పరిస్థితులున్నాయని రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు చక్రవర్తుల శ్రీనివాస్ ఆందోళన వ్యక్తంచేశారు. భవిష్యత్తులో అనేక సమస్యలొచ్చే అవకాశముందని, ఇంటర్, డిగ్రీ మెమోలపై ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి మార్కులు ముద్రిస్తున్నప్పుడు పదో తరగతి మెమోలపై ఎందుకు ముద్రించడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా తప్పును దిద్దుకునే అవకాశముందని, షార్ట్ మెమోలు, లాంగ్ మెమోలు ముద్రించేలోపు నిర్ణయం తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజభాను చంద్రప్రకాశ్ కోరారు. భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలు..పోస్టల్‌శాఖలో డాక్‌సేవక్, అసిస్టెంట్ బ్రాంచి పోస్ట్ మాస్టర్ పోస్టులను రాత పరీక్ష లేకుండా కేవలం పదో తరగతి మెరిట్‌ను బట్టే భర్తీచేస్తున్నారు. మొత్తం మార్కుల్లేకపోతే ఎవరు ప్రతిభావంతులో తేల్చడం ఎలా.. ?

బాసర ఆర్జీయూకేటీలో సీట్లను ఇంత కాలం సీజీపీఏ ఆధారంగా భర్తీచేశారు. సర్కారు బడుల్లో చదువుకున్న వారికి 0.4శాతం సీజీపీఏ కలపడంతో సీట్లన్నీ సర్కారు బడుల్లోని వారే సొంతం చేసుకున్నారు. మొత్తం సీజీపీఏ ముద్రించకపోవడంతో 0.4శాతం సీజీపీఏను దేనికి కలపాలి?

అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు పదో తరగతి మెరిట్‌యే ఆధారం. మెరిట్ తేల్చాలంటే కుస్తీపట్టాల్సిందేనా?

ఆర్టీసీలో కండక్టర్ పోస్టులను సైతం ఇది వరకు పదో తరగతిలో సాధించిన మార్కులను బట్టే ఉద్యోగాలిస్తున్నారు.

ఆర్మీలోని కొన్ని క్యాటగిరీ పోస్టులకు సైతం పదో తరగతి మార్కులే ప్రమాణికం. రాత పరీక్షలను నిర్వహించిన కూడా పదో తరగతి మార్కులకు ప్రాధాన్యం ఇస్తారు.

కోర్టుల్లో కిందిస్థాయి పోస్టులను పదో తరగతి మెరిట్, చిన్నపాటి పరీక్ష ఆధారంగా భర్తీచేస్తున్నారు.

ఉద్యోగాల భర్తీ లేక ఉద్యోగావకాశాలకు ప్రస్తుతం, భవిష్యత్తులో పదో తరగతిలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన వారే అర్హులంటే తేల్చడం సమస్యగా మారనున్నది.

## ఎవరైనా రాంగ్‌సైడ్ డ్రైవింగ్ చేస్తే.. ఫొటో తీయండి.. పోస్టు చేయండి


?



హైదరాబాద్: (అక్షరంన్యూస్)
రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న రాంగ్‌సైడ్ డ్రైవింగ్‌ను నివారించేందుకు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వినూత్న ప్రచారాన్ని చేపట్టారు. సోషల్ మీడియా వేదికగా 'ఎవరైనా రాంగ్‌సైడ్ డ్రైవింగ్ చేస్తున్నారా..? అయితే ఫొటో తీయండి.. ఫిర్యాదు చేయండి' అంటూ సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు పిలుపునిస్తున్నారు. ట్రాఫిక్ రద్దీ నియంత్రణ కోసం చాలాచోట్ల ట్రాఫిక్ పోలీసులు క్రాస్‌రోడ్లను మూసివేసి కొంత దూరంలో యూటర్న్ పాయింట్‌లను ఏర్పాటు చేశారు.వాహనదారులు ఈ నిబంధనను అనుసరించకుండా రాంగ్‌సైడ్‌లో డ్రైవింగ్ చేసుకుంటూ వస్తుండడంతో ఎదురుగా వస్తున్న వాహనాలను ఢీకొంటూ ప్రమాదాలకు గురవుతున్నాయి. ఈ నేపథ్యంలో రాంగ్ సైడ్ డ్రైవింగ్‌ను నివారించేందుకు ప్రజలే ఫిర్యాదులు చేసే అవకాశం పోలీసులు కల్పించారు. ఫిర్యాదును ఫొటో లేదా వీడియో రూపంలో తీసి వాట్సాప్ నంబరు 9490617346కు పంపించాలని ట్రాఫిక్ పోలీసు విభాగం ప్రచారాన్ని చేపట్టింది.

## ఎన్ఈపీ అమలు చేస్తున్నాం -యూజీసీ ఆదేశాలు పాటిస్తాం

**రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయానికి భిన్నంగా ఉన్నత విద్యా మండలి వివాదాస్పద లేఖ**




హైదరాబాద్: (అక్షరంన్యూస్)
'జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)-2020 విద్యా వ్యవస్థకు గొడ్డలిపెట్టు.. విద్య కాషాయీకరణ కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దీన్ని వాడుకుంటోంద'ని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు తెలంగాణ విద్యా కమిషన్, వివిధ విశ్వవిద్యాలయాల ఆచార్యులు, విద్యావేత్తలు, నిపుణులు ఒకవైపు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తుంటే.. మరోవైపు తెలంగాణ ఉన్నత విద్యా మండలి మాత్రం భిన్నమైన అభిప్రాయం వ్యక్తం చేసింది. ఎన్ఈపీలో సూచించినట్లు ఉన్నత విద్యలో మార్పులకు శ్రీకారం చుట్టామని తెలిపింది. అలాగే యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొంది. ఈ మేరకు ఉన్నత విద్యా మండలి కార్యదర్శి శ్రీరామ్ వెంకటేశ్ గురువారం యూజీసీకి రాసిన లేఖ వివాదాస్పదంగా మారింది. ఆ లేఖను ఆయన మీడియాకు విడుదల చేశారు. ఎన్ఈపీని తెలంగాణతో పాటు అనేక రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. ఉచిత విద్యను లేకుండా చేసి, పూర్తిగా ప్రైవేటుపరం చేయాలన్న లక్ష్యంగా కేంద్రం అడుగులు వేస్తోందని రాష్ట్ర సర్కారు పేర్కొంటోంది. వీసీలు, ప్రొఫెసర్ల నియామకాలపై ఇటీవల విడుదల చేసిన ముసాయిదా బిల్లు కూడా వివాదాస్పదంగా మారింది.


## బ్రిజేశ్ ట్రైబ్యునల్ తీర్పుపై రాష్ట్రాలతో 7న కేంద్రం భేటీ

**తీర్పును ప్రచురించేందుకు అభిప్రాయ సేకరణ**



హైదరాబాద్: (అక్షరంన్యూస్)
కృష్ణా జలాల పంపిణీపై జస్టిస్ బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్(కృష్ణా ట్రైబ్యునల్-2) వెలువరించిన తీర్పును నోటిఫై చేయడానికి వీలుగా రాష్ట్రాల అభిప్రాయ సేకరణ కోసం ఈ నెల 7న కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ప్రభావిత రాష్ట్రాల నీటి పారుదల శాఖ మంత్రులతో సమావేశం కానున్నారు. కృష్ణా జలాల పంపిణీపై 2013 నవంబరు 29న ట్రైబ్యునల్-2 అవార్డు వెలువరించింది. దీనిని ప్రచురితం(కేంద్ర ం నోటిఫై) చేయొద్దని కోరుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సుప్రీం కోర్టులో కేసు దాఖలు చేసింది. తెలంగాణ ఏర్పడ్డాక ఆ రాష్ట్రం కూడా ఈ కేసులో ఇంప్లీడ్ అయింది. ఈ తీర్పుపై విచారణ జరుగుతున్న క్రమంలో కృష్ణా జలాలను తెలుగు రాష్ట్రాలకు పంచడానికి వీలుగా కేంద్రం విధి విధానాలు జారీ చేయగా.. దీనిపై ప్రస్తుతం ట్రైబ్యునల్‌లో విచారణ జరుగుతోంది. అయితే ఉమ్మడి ఏపీకి కేటాయించిన 1,005 టీఎంసీలను తెలుగు రాష్ట్రాలకు పంచడానికి విచారణ జరుగుతున్న నేపథ్యంలో తక్ష ణమే ట్రైబ్యునల్ తీర్పును నోటిఫై చేయాలని మహారాష్ట్ర, కర్ణాటక కేంద్రాన్ని కోరుతున్న విషయం విదితమే. దాంతో కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నీటి పారుదల శాఖ మంత్రులతో ఈ నెల 7న ఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి భేటీ కానున్నారు. రాష్ట్రాల అభిప్రాయాలను తీసుకున్న అనంతరం ఏకాభిప్రాయం కుదిరితే.. తీర్పును కేంద్రం నోటిఫై చేయనుంది. ఆ వెంటనే బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ నీటి కేటాయింపులు అమలు కానున్నాయి.

## పుస్తకాల ముద్రణకు తెలుగు వర్సిటీ ఆర్థిక సహాయం



హైదరాబాద్: (అక్షరంన్యూస్)
తెలుగు రచయితలు తమ రచనలను ముద్రించుకోవడానికి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కోట్ల హనుమంతరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు భాష, సాహిత్యం, కళలు, చరిత్ర, సంస్కృతి ఇలా ఏ అంశానికి సంబంధించిన రచనలనైనా ముద్రించుకోవడానికి సహా యం చేస్తామని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తులను వర్సిటీ వెబ్‌సైట్ నుంచి లేదా యూనివర్సిటీలోని విస్తరణ సేవా విభాగం నుంచి పొందవచ్చని చెప్పారు. దరఖాస్తు పూర్తి చేసి ఏదేని ముద్రణా సంస్థ నుంచి పొందిన ఒక కొటేషన్‌ను జతపరిచి ఈ నెల 31వ తేదీలోపు వర్సిటీ చిరునామాకు పంపాలని రిజిస్ట్రార్ తెలిపారు.

# జాతీయ స్థాయి పురస్కారం అందుకున్న గొల్ల పెల్లి నరేష్

**సమాజ సేవలకు గుర్తింపుగా జాతీయ స్థాయి అవార్డు అందుకున్న నరేష్**



చొప్పదండి /కరీంనగర్, మే 03 (అక్షరం న్యూస్)

సమాజంలో తాను అందిస్తున్న సేవా కార్యక్రమాలకు గాను యంగ్ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సంస్థ వారి తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం భూపాల పట్నం గ్రామానికీ చెందిన సామజిక సేవకులు , బ్లడ్ డొనేషన్ మోటి వేటర్ గొల్ల పెల్లి నరేష్ కు జాతీయ యంగ్ ఇండియన్ సేవా పురస్కారం అందచేశారు. ఈ అవార్డును నెహ్రూఆడిటోరియం, హైద్రాబాద్ లో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ఐ .ఏ .ఎస్ . వారి చేతులమీదుగాఅందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండర్ %డ% ప్రెసిడెంట్ జే.బాలు, సంస్థ సభ్యులు నరేష్ చేస్తున్న సమాజ సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగించాలని అభినందించారు. ప్రతి ఒక్కరు సామజిక బాధ్యత కలిగి ఉంటూ,వివిధ సేవా కార్యక్రమాలలో యువత పాల్గొనాలని కోరుతూ అవార్డ్ తీసుకున్న సందర్భం లో గొల్ల పెల్లి నరేష్ హర్షం వ్యక్తం చేశారు.

## వోపా ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




చొప్పదండి/ కరీంనగర్,మే 03 (అక్షరం న్యూస్)

వోపా కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో అన్ని నియోజకవర్గాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్న క్రమంలో శనివారం రోజున వోపా చొప్పదండి నియోజకవర్గ ఆధ్వర్యంలో స్థానిక చొప్పదండి బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ చౌరస్తాలో చలివేంద్రన్ని వోపా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గద్దె సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వోపా జిల్లా ప్రధానకార్యదర్శి గాలిపెల్లి శంకరయ్య పాల్గొన్నారు.

వోపా ఆధ్వర్యంలో ప్రస్తుత రాష్ట్ర కన్వీనరు వేములవాడ ద్రోణాచారి, కోకన్వీనర్ కట్ట విష్ణువర్ధన్ మొట్టమొదట చలివేంద్రాలను ప్రారంభించారు. వారి సలహా మేరకు వాటిని కొనిసాగిస్తూ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసే అన్ని చలివేంద్రాలకు మొదటి నుండి సహకరించడంతో పాటు చొప్పదండి నియోజకవర్గానికి కూడా వోపా రాష్ట్ర కోకన్వీనర్, జిల్లా గౌరవ అధ్యక్షులు కట్ట విష్ణువర్ధన్ పదివేల రూపాయలు(రూ. 10000) ఆర్థిక సహాయాన్ని విరాళంగా ఇస్తూ మానవాలి దాహం తీర్చడంలో వారి యొక్క మంచి హృదయాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో వోపా చొప్పదండి నియోజకవర్గ అధ్యక్షులు పీ. లక్షణాచారి గౌరవ అధ్యక్షులు బ్ర. సామనపెల్లి శంకరయ్య, ముఖ్య సలహాదారు బ్ర.గాలిపెల్లి బ్రహ్మానందం,ప్రధాన కార్యదర్శి బ్ర.సీఎచ్.మహేష్, ఆర్థిక కార్యదర్శి గోవులకొండ శ్రీనివాస్, ఆదిశేషాచారి,ఈదులాయి నాగభూషణం , గోవులకొండ అనీల్,వడ్లూరి బ్రహ్మానందం, గ్రామస్తులు పాల్గొన్నారు.


## కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి తుమ్మల




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 3( అక్షరంన్యూస్)

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు శనివారం, నగరం లోని తన క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ పథక 163 మంది లబ్ధిదారులకు కోటి 63 లక్షల 18 వేల 900 రూపాయలు గల చెక్కులను పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో ఖమ్మం నగర కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని పరిశీలించిన ఆర్డిఓ మహేశ్వర్



కరీంనగర్ /చిగురు మామిడి /మే03(అక్షరం న్యూస్)

బొమ్మనపల్లి గ్రామస్తులు భూ భారతి కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధాన్యం కొనుగోలు కేంద్రానికి ప్రభుత్వ భూమిని కేటాయించాలని, వినతి పత్రం ఇవ్వగా, మంత్రి వెంటనే స్పందించి, కరీంనగర్ ఆర్డీవోకు సూచించగా, శనివారం ఆర్డీవో ధాన్యం కొనుగోలు కేంద్రానికి, 685 సర్వే నంబర్ గల ప్రభుత్వ భూమిని, మంత్రి ఆదేశాల మేరకు పరిశీలించినట్టు ఆర్డిఓ మహేశ్వరి తెలిపారు. మీరు వెంట తహసిల్దార్ రమేష్, మాజీ ఎంపిటిసి మిట్టపల్లి మల్లేశం, కత్తుల రమేష్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

# కులగణన చేస్తామని కేంద్రం ప్రకటించడం తెలంగాణ ప్రజలు, ప్రజా ప్రభుత్వ విజయం..

- తెలంగాణ ప్రజా ప్రభుత్వం, అఖిలభారత కాంగ్రెస్ చేసిన ఒత్తిడి ఫలితంగానే కేంద్రం తలోంచి దిగొచ్చి కులగణన చేస్తానని ప్రకటించింది..
- శాస్త్రీయంగా కులగణన చేసి దేశానికి రోల్ మోడల్ గా నిలిచిన తెలంగాణ ప్రజా ప్రభుత్వం..
- దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత తెలంగాణ రాష్టంలోనే జరిగిన కులగణన ..
- రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే విధానపరమైన నిర్ణయాల్లో కులగణన సర్వే అంశాలను పరిగణలోకి తీసుకుంటాం ..
- కులగణన సర్వే ద్వారా వచ్చే ఫలితాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి, ప్రభుత్వానికి బీసీలు అండగా ఉండాలి..
- ఖమ్మం లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలిపిన బీసీ ఉద్యోగుల సంఘం, బీసీ కుల సంఘాల నాయకులు.



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 3 (అక్షరంన్యూస్)

దేశంలో కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం తెలంగాణ ప్రజా ప్రభుత్వం, ప్రజల విజయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దేశంలో కులగణన చేస్తామని కేంద్రం ప్రకటించడానికి మార్గదర్శిగా నిలిచిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ శనివారం ఖమ్మం ప్రజాభవన్ క్యాంపు కార్యాలయంలో బీసీ ఉద్యోగుల సంఘం, బీసీ కుల నాయకులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు భారీ గజమాలతో సన్మానం చేసి అభినందనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా కులగణన సర్వే చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపించి ఒత్తిడి చేయడంతో పాటు గుజరాత్ లో జరిగిన సిడబ్ల్యుసి సమావేశంలో తెలంగాణలో జరిగినట్టుగానే దేశం మొత్తం కులగణన సర్వే చేయాలని తీర్మానం చేసి పార్లమెంట్లో గొంతు ఎత్తిన ఫలితంగా కేంద్రం తలదించి వచ్చి కులగణన చేస్తామని ప్రకటించడం తెలంగాణ ప్రభుత్వం, ప్రజల విజయమని అభివర్ణించారు. 1930 తర్వాత దేశంలో కులగణన జరగలేదని ఈ దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత తెలంగాణ రాష్టంలో ప్రజా ప్రభుత్వం మాత్రమే ఎలాంటి ఆక్షేపణ లేకుండా విజయవంతంగా కులగణన సర్వే నిర్వహించి దేశానికి రోల్ మోడల్ గా నిలిచిందన్నారు. రాష్టంలో కులగణన సర్వే నిర్వహించడం క్లిష్టమైన సమస్య అయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రిగా నేను (భట్టి విక్రమార్క), యావత్తు మంత్రి మండలి ఎంత ఇబ్బంది ఉన్నప్పటికీ కులగణన సర్వే నిర్వహించాలని నిర్ణయం తీసుకొని 50 నుంచి 55 రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. కుల గణన సర్వేలో కులాల గురించి మాత్రమే కాకుండా ప్రజలకు సంబంధించిన ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ అవకాశాలు, సహజ వనరులు అన్ని వర్గాలకు ఎంత వరకు పంచబడ్డాయి?, వారి జీవన ప్రమాణ పరిస్థితులు ఎట్లా ఉన్నాయన్న అంశాలను సేకరించమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమం-అభివృద్ధికి సంబంధించి విధానపరమైన నిర్ణయాల్లో కుల గణన సర్వేలో వచ్చిన అంశాలను పరిగణలోకి తీసుకుంటామన్నారు. నేను మంత్రిత్వ బాధ్యతలు నిర్వహిస్తున్న ప్లానింగ్ శాఖ ఆధ్వర్యంలో

ఎలాంటి పొరపాట్లు లేకుండా పగడ్బందీగా కులగణన సర్వే జరిగిందని అన్నారు. 150 ఇండ్లను ఒక బ్లాక్ గా ఏర్పాటు చేసి, ఎన్యుమరేటర్ ను నియామకం చేసి

రాష్ట్రవ్యాప్తంగా కులగణన సర్వే చేపట్టామని వివరించారు. పది బ్లాకులకు ఒక సూపర్వైజర్, మండల జిల్లా స్థాయిలో కోఆర్డినేటర్లు, జిల్లా కలెక్టర్, రాష్ట్ర స్థాయిలో మేము నిత్యం పర్యవేక్షణ చేసి పగడ్బందీగా సర్వే నిర్వహించి ఎలాంటి ఆక్షేపణ లేకుండా అసెంబ్లీలో బిల్లు పెట్టామని వివరించారు. రాష్టంలో బీసీలు 56% ఉన్నారని లెక్కలు తేల్చడంతోపాటు 42 శాతం బీసీలకు స్థానిక సంస్థల్లోను, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలని అసెంబ్లీలో బిల్ పాస్ చేయించి కేంద్రానికి పంపించడమే కాకుండా తెలంగాణలో జరిగినట్టుగానే దేశవ్యాప్తంగా కులగణన సర్వే చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి ప్రధానమంత్రి కి లేఖ రాసి కేంద్రంపై ఒత్తిడి చేశామన్నారు. అదే విధంగా అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో గుజరాత్ లో జరిగిన సీడబ్ల్యుసి సమావేశంలో కూడా తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన విధంగానే దేశవ్యాప్తంగా కుల గణన సర్వే చేయాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపించారన్నారు. అలాగే పార్లమెంట్లో లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కులగణన పై గొంతెత్తి మాట్లాడారని చెప్పారు. సమిష్టి పోరాట ఫలితంగా కేంద్రం తలంచి దిగివచ్చి దేశవ్యాప్తంగా కులగణన సర్వే చేస్తామని ప్రకటించిందని అన్నారు. కులగణన సర్వే ద్వారా వచ్చే ఫలితాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి ప్రజా ప్రభుత్వానికి బీసీలు అండగా ఉండాలని కోరారు. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలు చేయడం రాష్టంలో ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని అమలు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యావత్ మంత్రిమండలి చిత్తశుద్ధితో పని చేస్తున్నదని వెల్లడించారు.

ఎస్జీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు, బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్టంలో కులగణను విజయవంతంగా నిర్వహించుటలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అఖుంటిత దీక్ష పట్టుదలతో శాస్త్రీయ బద్దంగా నిర్వహించి దేశానికే ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. శతాబ్దాల బీసీల అణిచివేతకు కులగణన సర్వే ద్వారా పరిష్కారం చూపారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఉద్యోగుల సంఘం నాయకులు, గౌడ, యాదవ, నాయీబ్రాహ్మణ, రజక, పద్మశాలి, విశ్వకర్మ, శాలివాహన, కాపు కులాల నాయకులు గండు యాదగిరి ,మన్సూర్ ,పోతగాని వెంకన్న బెజ్జంకి ప్రభాకర చారి ,ఎర్రమల శ్రీనివాస్ ,చంద్రశేఖర్ గౌడ్ ,బచ్చుల పద్మ చారి ,సున్నం రమేష్, పాపారావు యాదవ్ ,నవీన శ్రీనివాస్ ,వెంకన్న యాదవ్ ,రవీంద్ర ప్రసాద్, వెంకట రామకృష్ణ, జైపాల్ ,యర్రా రమేష్ పాల్గొన్నారు.

# అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదు..






**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 3 (అక్షరంన్యూస్)

నగర అభివృద్ధి లో రాజీపడేది లేదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం నగరంలోని 49 వ డివిజన్ మామిల్లగూడెం లో రూ. 60 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసిరోడ్లు, స్మార్ట్ డ్రైన్ లు, 7వ డివిజన్ టేకులపల్లిలో రూ. 40.40 లక్షల వ్యయంతో నిర్మించనున్న స్మార్ట్ డ్రైన్, కల్వర్ట్ నిర్మాణ పనులకు మంత్రి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, అభివృద్ధి కార్యక్రమాలు పాత పద్ధతిలో కాకుండా భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని నాణ్యత ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని అన్నారు.నిర్మాణం చేసేప్పుడు కార్పొరేటర్లు, డివిజన్ పెద్దలు వాటి నిర్మాణంలో నాణ్యత లేకపోతే కమీషనర్ కు సమాచారం ఇవ్వాలని మంత్రి తెలిపారు.నిర్మాణం సరిగ్గా జరగకపోతే నీరు నిలవడం జరిగి ఈగలు, దోమలు వ్యాపించి రోగాలు దరి చేరతాయని అన్నారు. ఖాళీ స్థలాల యజమానులు శుభ్రం చేయించుకోవాలని లేనిచో నగర పాలక సంస్థ నుంచి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. అభివృద్ధి లో ఎక్కడ రాజీ పడకుండా ఖమ్మం నగరం ఆనందమైన నగరంగా తీర్చిదిద్దాలని అన్నారు. రోడ్లపై గుడులు, మసీదులు, చర్చ్ లు నిర్మిస్తే వాటి పై మొదటిలోనే చర్యలు తీసుకోవాలన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్ల విస్తరణ పనులు చేయాలని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి రఘునాథపల్లి లో గ్రామ దేవతల ఉత్సవాలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మే03: మండల కేంద్రంలో ఈ నెల 4 నుండి 8వ తేదీ వరకు అయిదు రోజుల పాటు గ్రామ దేవతల ఉత్సవాలు జరుగుతాయని దుర్గా మాతా, ఎల్లమ్మ దేవాలయాల కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. ఈ నెల 4 (ఆదివారం) ఉదయం 9 గంటలకు బొడ్రాయికి నీళ్ల పోసే కార్యక్రమం, మధ్యాహ్నం కొబ్బరి కాయలు కొట్టుట, సాయంత్రం పోచమ్మ, ముత్యాలమ్మలకు బోనాలు, 5న ఉదయం 10.30 గంటలకు రేణుక ఎల్లమ్మ తల్లి పుట్ట కమ్ముట, 6న ఉదయం 11.40 గంటలకు శ్రీరేణుక ఎల్లమ్మ జమదగ్ని లగ్నం, సాయంత్రం 5 గంటలకు శ్రీరేణుక ఎల్లమ్మ బోనాలు, 7న ఉదయం 10 గంటలకు శ్రీదుర్గా మాతాకు గద్దె వేయుట, సాయంత్రం 5 గంటలకు శ్రీదుర్గా మాతా బోనాలు, 8న ఉదయం 5 గంటలకు బలి ఇచ్చే కార్యక్రమం. మధ్యాహ్నం నుండి విందు భోజనాలు నిర్వహించుకోవాలని దుర్గా మాతా, ఎల్లమ్మ దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి...





- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార,చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- రిటైనింగ్ వాల్ నిర్మాణం సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి..
- రైతులకు ఇబ్బందులు కలగకుండా

పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు..

- పర్యాటక అభివృద్ధి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలి..
- ఖమ్మం ఖిల్లా రోప్ వే రోడ్డు సాధ్యమైనంత విస్తరించాలి..
- జూన్ 2026 వరకు ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు పూర్తి..
- ధాన్యం కొనుగోలు, మున్నేరు నది
- రిటైనింగ్ వాల్ నిర్మాణం, జాతీయ రహదారుల
- పురోగతి, వెలుగు మట్ల అర్బన్ పార్క్, పర్యాటక అభివృద్ధి పనులపై సమీక్షించిన మంత్రి తుమ్మల

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 3 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయడం పట్ల అధికారులు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి ధాన్యం కొనుగోలు, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, జాతీయ రహదారుల పురోగతి, వెలుగు మట్ల అర్బన్ పార్క్, పర్యాటక అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా లిమంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో నిపుణుల కమిటీ సూచనల ప్రకారం చేసిన డిజైన్ మార్పుల మేరకు మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కాగా జరగాలని, రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఖమ్మం నగర వాసులు మరోసారి ఇబ్బందులకు గురి కావద్దని ముఖ్యమంత్రిని ఒప్పించి నిధులు మంజూరు చేశామని, పనులు నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా చూడాలని మంత్రి ఆదేశించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద సేకరించిన భూములను అభివృద్ధి చేసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు అందించేలా రైతులతో చర్చలు జరపాలని మంత్రి తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి స్థాయిలో నిర్మించాలని, రెండు వైపుల నుంచి ప్రణాళికాబద్ధంగా పని జరగాలని అన్నారు. 3 లక్షల 50 వేల క్యూసెక్కుల వరద ఉధృతి తట్టుకునేలా 8.5 కిలోమీటర్లకు పైగా రిటైనింగ్ వాల్ రెండు వైపులా పూర్తి చేయాలని, ఇప్పటి నుండి సంవత్సర కాలంలోగా పనులు పూర్తి కావాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, ఏజేన్సీ అదనపు బృందాలు ఏర్పాటు చేసి పనులు చేయాలని అన్నారు. నాగార్జున సాగర్ లో తెగిపోయిన యూ.టి వెంటనే పునః నిర్మించాలని అన్నారు. మే నెలలో ఆ పనులు ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. షటర్స్ దగ్గర ఏవైనా మరమ్మత్తులు ఉంటే చేపట్టాలని అన్నారు. మంచుకొండ లిఫ్ట్ దగ్గర హెడ్ రెగ్యులేటర్ నిర్మాణం పనులు ప్రతిపాదించాలని అన్నారు.

ఖమ్మం నగరం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్రింద 8.5 కిలో మీటర్ల మురుగు నీటి కాల్వ పూర్తి స్థాయిలో నిర్మించాల్సి ఉంటుందని అన్నారు. ఆక్రమణల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. శాశ్వత ప్రాతిపదికన పనులు జరగాలని అన్నారు. ఎస్టిపి ద్వారా శుద్ది చేసిన మురుగు నీటినీ మనం ఖమ్మం నగరంలో గార్డెనింగ్, మొక్కల పెంపకం, ఇతర అవసరాలకు వినియోగించుకోవచ్చని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్లపై మనకు కమాండ్ ఉండాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద లారీలు రాక ధాన్యం కొనుగోలు సమస్యలు అధికంగా ఉన్నాయని, అకాల వర్షాలకారణంగా రైతులు నష్టపోతున్నారని, రవాణా కాంట్రాక్టర్ లతో చర్చించి ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన వాహనాలు అందుబాటులో ఉంచి, రైతులకు ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. వెలుగు మట్ల అర్భన్ పార్క్ లోజరుగుతున్న అభివృద్ధి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. రెగ్యులర్ గా పత్రికల్లో వార్తలు వచ్చేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. జిల్లాలో ఆర్ %ఛ% బీ, పంచాయతీ రోడ్లకు ఇరు వైపులా ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటాలని అన్నారు. ఖమ్మం ఖిల్లా రోడ్డు సాధ్యమైనంత వరకు విస్తరించాలని అన్నారు. ఖిల్లా రోప్ వే పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అన్నారు. రోప్ వే స్టేషన్ దగ్గర వరకు ప్రయాణికులు వచ్చేలా చూడాలని మంత్రి సూచించారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ వరకు జాతీయ రహదారుల నుంచి సర్వీస్ రోడ్లు వచ్చేలా కృషి చేయాలని అన్నారు. ధంసలాపురం ఎగ్జిట్ దగ్గర రైల్వే లైన్ వద్ద బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.

జిల్లాలో వైద్య కళాశాల నిర్మాణ శంకుస్థాపన త్వరలో జరుగుతుందని, ఖమ్మం జిల్లా ప్రధాన ఆసుపత్రికి అవసరమైన ప్రతిపాదనలు అందించాలని అన్నారు. జిల్లాలో అన్ని ఆసుపత్రుల పరిసరాలను పరిశుభ్రంగా చేయాలని, పాత సామాను పూర్తిగా తొలగించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ,లి మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ప్రతి రోజు నిర్దేశిత లక్ష్యం మేరకు పనులు జరగాలని సంబంధిత ఏజెన్సీలకు సూచించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. నగరంలో జరిగే పర్యాటక అభివృద్ధి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి అవసరమైన పట్టా భూముల సేకరణ కోసం రైతులతో చర్చలు జరుపుతున్నామని, నాగార్జున సాగర్ భూములను అభివృద్ధి చేసి పరిహారంగా అందిస్తామని చెప్పి రైతులను ఒప్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.ఖమ్మం జిల్లాలో 351 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఇప్పటి వరకు 91 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర క్రింద 112 కోట్లు, సన్న రకం వడ్ల బోనస్ క్రింద 12 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించామని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన గన్ని బ్యాగులు, టార్పాలిన్ లు అందుబాటులో ఉన్నాయని అన్నారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూలి 29 కోట్లతో ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు రూపకల్పన చేశామని, నగర కార్పొరేషన్ నుంచి కూడా 3 కోట్ల నిధులు వచ్చాయని, సాయిల్ టెస్టింగ్ పనులు జరిగాయని కలెక్టర్ తెలిపారు. జూన్ 2026 వరకు పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.

డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూలి వెలుగుమట్ల అర్భన్ పార్క్ అభివృద్ధికి 3 కోట్ల నిధులతో బటర్ ఫ్లై పార్క్, చిల్డ్రన్ పార్క్, వాటర్ ఫౌంటెన్, బోటింగ్ పనులు మే నెలాఖరు వరకు పూర్తవుతాయని అన్నారు. హరిత నిధి ద్వారా వచ్చిన 1.28 కోట్ల నిధులతో పార్క్ 110 హెక్టార్ల భూమి ఫెన్సింగ్, ఇతరత్రా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వెలుగు మట్ల అర్భన్ పార్క్ లో ప్లాస్టిక్ పూర్తిగా నిషేదించామని అన్నారు. 4.5 కిలో మీటర్ల మేర సైకిల్ ట్రాక్ పూర్తి చేశామని అన్నారు. నర్సరీ లో కమ్యూనిటీ కిచెన్ నిర్మించామని అన్నారు. పులిగొండ్ల ఎకో టూరిజం, వెలుగు మట్ల అర్భన్ పార్క్ ను 8 వేలకు పైగా విద్యార్థులు పర్యటించారని తెలిపారు.

ఈ సమావేశంలో ఇరిగేషన్, మునిసిపల్, టూరిజం, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సివిల్ సప్లై, డి.ఆర్.డి. ఓ., ఆర్డీఓ నరసింహా రావు, సంబంధిత అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు, పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్..

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 3 (అక్షరంన్యూస్)

నేడు (ఆదివారం) ఖమ్మం కమిషనరేట్ పరిధిలో నిర్వహించే N TA- NEET (UG) -2025 పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద మధ్యాహ్నం 12.00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు సెక్షన్ 163 %దీచీూ% యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు,




వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

పరీక్ష కేంద్రాలు

1) %వా= ఛ దీ+చీ=% డిగ్రీ కళాశాల, %చీ=% సర్కిల్, ఇల్లందు రోడ్డు, ఖమ్మం.

2 ) ప్రభుత్వం హై స్కూల్, శాంతి నగర్, చర్చి కంపౌండ్, మిషన్ హాస్పిటల్ సమీపంలో, ఖమ్మం.

3) ప్రభుత్వ హై స్కూల్, ఎన్ఎస్పి కాలనీ, ఎన్ఎస్టి రోడ్, నిర్మల్ హృదయ్ స్కూల్ సమీపంలో, ఖమ్మం.

4) ప్రభుత్వం మహిళ డిగ్రీ కాలేజ్, రాధాకృష్ణ బ్లాక్, రైల్వే స్టేషన్, ఖమ్మం.

5) యూనివర్శిటీ పిజి కాలేజ్ ఫర్ ఉమెన్, ఎన్టిఆర్ సర్కిల్, ఇల్లందు రోడ్డు, ఖమ్మం.

6) కేంద్రీయ విద్యాలయం, కరుణగిరి సమీపంలో, పోలేపల్లి, ఖమ్మం రూరల్.

## పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి





ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 3 (అక్షరంన్యూస్)

శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు ముదిగొండ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన లు చేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి బాణాపురం గ్రామం ఎస్సీ కాలనీ నుంచి మంగాపురం తండా గ్రామం వరకు 8 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న బీటీ రోడ్డు పనులకు, నాచెపల్లి గ్రామం నుంచి బాణాపురం తండా వరకు ఆరు కోట్ల 70 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న ఆర్ అండ్ బి బిటి రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు.ముదిగొండ మండల కేంద్రంలో రూ. 22 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 50 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి, మండలంలోని 27 గ్రామాల్లో రూ. 4 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న 84 అంతర్గత రోడ్ల పనులకు, రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న పాల శీతలీకరణ కేంద్ర ప్రహారీగోడ నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారు.అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభించి, నాణ్యతతో రాజీ పడకుండా, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఉపముఖ్యమంత్రి అన్నారుఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, మండల ప్రత్యేక అధికారిణి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, పంచాయతీ రాజ్ ఇఇ వెంకట్ రెడ్డి, డిఇ కెవికె. శ్రీనివాస రావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గుంతలు పూడ్చి ప్రజల ఇబ్బందులు తొలగించండి..

**సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 3 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరంలోని ప్రధాన రహదారి గుంతలమయంగా మారిందని వెంటనే వాటిని పూడ్చి ప్రజల -ఇబ్బందులను తొలగించాలని సిపిఐ నగర కార్యదర్శి ఎస్కె జానిమియా తెలిపారు. రహదారికి మరమ్మతులు నిర్వహించాలని -శనివారం సిపిఐ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని మమత రోడ్డు కొత్తగూడెం క్రాస్ రోడ్డు వద్ద సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జానిమియా మాట్లాడుతూ నిత్యం వందలాది వాహనాలు తిరిగే ఈ ప్రధాన రహదారి గుంతలమయంగా మారిందన్నారు. చినుకుపడిందంటే ఆ ప్రాంత మంత చిత్తడిగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు -పడుతున్నారని ఆయన తెలిపారు. ప్రతి రోజు అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ దారి వెంబడి ప్రయాణిస్తున్న ప్రజలు, వాహనదారుల ఇబ్బందులు మాత్రం గుర్తించడం లేదని ఆయన ఆరోపించారు. మూడు రహదారుల కూడలి సెంటరైనా ఈ ప్రాంతంలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులను తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ రహదారి లో వెళ్లాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. వెంటనే గుంతలు పూడ్చి ప్రజల ఇబ్బందులను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి పగడాల మల్లేష్, నాయకులు వరద నర్సింహారావు, మాలకొండయ్య, మాడుగుల -నాగేశ్వరరావు, సిద్ది శ్రీనివాసరావు, కారం సామెలు, శీలం నాగేశ్వరరావు, రామకృష్ణ, శ్రీరాం, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీలీలకు మరో లక్కీ ఛాన్స్



ఒక్కప్పుడు ఐటమ్ సాంగ్స్ కోసం సెపరేట్ గా కొంత మంది హాట్ బ్యూటీలు ఉండే వారు. లేదంటే సెపరేట్‌గా కొంత మోడల్స్ అని ఐటెం గర్ల్స్ అని విదేశాల నుంచి తెల్ల తోలు బ్యూటీలని దింపే వారు. ఎందుకంటే హీరోయిన్‌లు ఇలాంటి పాటలు చేయడానికి నిరకరించేవారు. కానీ ప్రజంట్ స్టార్ హీరోయిన్స్ మాత్రం ఐటెం సాంగ్స్ చేసేందుకు ఏ మాత్రం వెనకాడడం లేదు. క్రేజ్‌కి క్రేజ్, రెమ్యునరేషన్‌కి రెమ్యునరేషన్ వస్తుండడంతో అసలు వదులుకోవడం లేదు. ఇందులో భాగంగా తాజాగా టాలీవుడ్ యంగ్ హీరోయిన్ శ్రీలీల.. మరో స్టార్ హీరోతో ఐటెం సాంగ్ చేసే ఛాన్స్ దక్కిందట. మెగా హీరో రామ్ చరణ్ నటిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'పెద్ది'. ఉప్పెన' ఫేమ్ సానా బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వ్రిద్ది సినిమాస్, సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్లు సంయుక్తంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్ గా నటిస్తుండగా, ఇందులో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. అయితే తాజా సమాచారం ప్రకారం ఇందులో ఓ మాస్ స్పెషల్ సాంగ్ ప్లాన్ చేస్తున్నాడట బుచ్చిబాబు. దీని కోసం రామ్ చరణ్ సరసన శ్రీ లీల స్టెప్పులు చేయబోతోందట. ఈ ఫుల్ ఎనర్జిటిక్ మాస్ సాంగ్‌తో థియేటర్ దద్దరిల్లేలా చేయనుందట శ్రీలీల. ఈ వార్తల్లో ఎంత వరకు నిజం ఉందో తేలినప్పటికీ ప్రజంట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

## ప్యారడైజ్ షూటింగ్ ప్రారంభం

**నాని లేకుండానే చిన్ననాటి ఘటనలపై షూట్**




నాని హీరోగా నటించిన హిట్ థర్డ్ కేస్ అద్భుతమైన వసూళ్లు సాధిస్తూ దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. మొదటి రోజు 43 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించిన ఈ చిత్రం, రెండో రోజు 29 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ రాబట్టినట్లు- ప్రచారం జరుగుతోంది. ఆ సంగతి పక్కన పెడితే, ది ప్యారడైజ్ షూటింగ్ నుంచి ప్రారంభమైంది. అయితే, ఇంకా హిట్ ప్రమోషన్స్‌లో బిజీగా ఉండడంతో నాని షూట్‌లో పాల్గొనడం లేదు. ఈ నేపథ్యంలోనే నాని చిన్ననాటి ఎపిసోడ్ షూట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. నాని అమెరికా ప్రమోషన్స్ కోసం వెళ్లారు. ఆయన అమెరికా నుంచి తిరిగి వచ్చి కొంత రెస్ట్ తీసుకోబోతున్నాడు. ఆ తర్వాత నాని కూడా ఈ షూట్‌లో జాయిన్ కాబోతున్నాడని, 18 నుంచి జరగబోయే షూట్‌లో పాల్గొనబోతున్నట్లు- తెలుస్తోంది. ఇక ముందుగా టాకీ పార్ట్ కొంత షూట్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. శ్రీకాంత్ ఓదెల డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం మీద భారీ అంచనాలు ఉన్నాయి. రిలీజ్ చేసిన గ్లింప్స్‌తోనే ఒక్కసారిగా ఈ సినిమా మీద అన్ని వర్గాల్లో చర్చ మొదలైంది. సికింద్రాబాద్ ప్యారడైజ్ ప్రాంతం నేపథ్యంలో ఈ కథ సాగుతున్నట్లు- ప్రచారం జరుగుతోంది. ఒక రకంగా రియల్ ఇన్సిడెంట్స్‌ని బేస్ చేసుకుని కథ రాసుకున్నట్లు- కూడా ప్రచారం జరుగుతోంది, కానీ దీనికి సంబంధించిన అధికారిక క్లారిటీ- ఇంకా లేదు. ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమాను సహనిర్మాణం చేసేందుకు సరిగమ సంస్థ కూడా రంగంలోకి దిగినట్లు చెబుతున్నారు.

## చిక్కుల్లో గాయకుడు సోనూ నిగమ్

ప్రముఖ గాయకుడు సోనూ నిగమ్ (చిక్కుల్లో పడ్డారు. ఇటీవల బెంగుళూర్‌లో జరిగిన ఓ ప్రదర్శనలో పలహల్గామ్ ఘటనపై అనుచితంగా నోరు పారేసుకున్నాడు. దీంతో ఇప్పుడు అతనిపై అంతా మండిపడుతున్నారు. అక్కడ ఓ అభిమాని తనతో దురుసుగా ప్రవర్తించాడని ఆయన వెల్లడించారు.సోనూ నిగమ్ వేదికపై పాటలు పాడుతున్న సమయంలో ఓ అభిమాని కన్నడలోనే పాడాలంటూ డిమాండ్ చేశాడు. దీంతో సహనం కోల్పోయిన సోనూ పాటలు పాడడం ఆపేసి కన్నడ ప్రేక్షకులను ఉద్దేశించి మాట్లాడారు. పహల్గాం విషాదాన్ని ప్రస్తావించారు. 'పహల్గాంలో ఏం జరిగిందో దానికి ఇదే కారణం. కచ్చితంగా ఇదే.. ఇప్పుడు మీరు ఏం చేశారో అలాంటి కారణంగా ఆ దాడి జరిగింది. డిమాండ్ చేసే ముందు కనీసం మీ ముందు ఎవరున్నారో చూడండి' అని ఘాటు-గా స్పందించారు. సోనూ భాషను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసినప్పటికీ కొందరి మనోభావాలు దెబ్బతిన్నాయి. దీంతో ఆయన భాషా విద్వేషాన్ని రెచ్చగొట్టారని కన్నడ ప్రజలు అసహనం వ్యక్తంచేస్తున్నారు. ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సింగర్‌పై కొంతమంది ఆడియన్స్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు- సమాచారం.

# అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం....





- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- అదనంగా మరో 47 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు..
- దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా105 యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణానికి 21 వేల కోట్ల రూపాయలు..
- బోనకల్ మండలం లక్ష్మీపురంలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల
- నిర్మాణానికి భూమి పూజ చేసిన డిప్యూటీ సి.ఎం.

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 3 (అక్షరంన్యూస్)

అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మల్లు అన్నారు.

శనివారం ఉప ముఖ్యమంత్రి, బోనకల్ మండలం లక్ష్మీపురంలో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా సమీకృత గురుకుల భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాల తర్వాత ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ప్రజలకు మెరుగైన విద్యా, వైద్యం అందించడమే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం బ్రాండ్ గా ఉన్నటువంటి యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేసుకుని, వీటి ద్వారా లక్షలాది విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యా బోధన అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నా మని, ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దే%శీ%దుకు ఈ స్కూల్ లో అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నామని అన్నారు.

యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల గురించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే హాస్యాస్పదం చేశారని, ప్రకటనలకే పరిమితం కాకుండా సంకల్ప బలంతో ముందుకు తీసుకుని వెళ్లాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుగా 58 సమీకృత గురుకులాలను మంజూరు చేసిందని అన్నారు.

ప్రజల నుంచి పెద్ద ఎత్తున యంగ్ ఇండియా సమీకృత గురుకులాలకు డిమాండ్ పెరిగిందని, ఆర్థికంగా భారం ఉన్నప్పటికీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అదనంగా మరో 47 యంగ్ ఇండియా సమీకృత గురుకులాల మంజూరుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. 105 పాఠశాలల నిర్మాణ పనులు అంతర్జాతీయ ప్రమాణాలతో చేపడుతున్నామని అన్నారు.విద్యార్థులకు చదువుతో పాటు ఇండోర్, ఔట్ డోర్ క్రీడలు ఆడుకునేందుకు సౌకర్యవంతంగా ఉండేలా సమీకృత గురుకులాలు డిజైన్ చేశామని, కనీసం 25 ఎకరాలలో విస్తారంగా ఈ గురుకులాలు నిర్మిస్తున్నామని, వీటిలోనే టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కోసం క్వార్టర్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

యంగ్ ఇండియా సమీకృత పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్, అంతర్జాతీయ స్థాయిలో సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామని, మంచి నైపుణ్యం, ప్రావీణ్యాలు గల ఉపాధ్యాయులను ఇక్కడ నియమిస్తామని, నీట్, ఐఐటీ వంటి పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసేలా శిక్షణ అందిస్తామని అన్నారు.

అద్భుతమైన మేధస్సుతో కూడిన మానవ వనరులను అందించడమే యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ స్కూల్స్ లక్ష్యమని అన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా 105 స్కూల్ ల కొరకు దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ఈ పాఠశాలలను నిర్మించనున్నామని అన్నారు.

భవిష్యత్తులో దేశంలోని ప్రతి రాష్ట్రం మన రాష్ట్రానికి వచ్చి ఇక్కడి విద్యను మోడల్ స్టడీ చేసే విధంగా ఈ పాఠశాలల నిర్మాణం జరుగుతుందని అన్నారు. ప్రతి రూపాయి పోగు చేసి ప్రజల భవిష్యత్తు మెరుగు పరచడం కోసమే ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి, విద్యాశాఖ ఇఇ విన్సెంట్ రావు, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, బోనకల్ తహసీల్దార్ పున్న%శీ%చందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# ప్రేమలో పడ్డ జానులిరి, దిలీప్ దేవ్‌గన్




ప్రముఖ ఫోక్ డ్యాన్సర్ జానులిరి గురించి ఈ నడుమ ఓ విషయం బాగా వైరల్ అవుతోంది. యూట్యూబర్, ఫోక్ సింగర్ అయిన దిలీప్ దేవ్ గన్ తో ప్రేమలో ఉందని.. త్వరలోనే వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారంటూ వార్తలు వచ్చాయి. కొన్ని రకాల ట్రోల్స్, మీమ్స్ కూడా వచ్చాయి. దీంతో జానులిరి తీవ్ర ఆవేదనతో వీడియో చేసింది. తనపై ట్రోల్స్ తట్టుకోలేకపోతున్నానని.. చనిపోవాలని ఉందంటూ వీడియోలో ఏడ్చేసింది. ఆ వీడియో సంచలనం రేపుతున్న క్రమంలోనే.. దిలీప్ దేవ్ గన్ వీడియో రిలీజ్ చేశాడు. 'మీరందరూ అనుకున్నట్టు- నేను, జానులిరి పెళ్లి చేసుకోబోతున్నాం. రీసెంట్ గా నేను పెట్టిన పోస్టులో ఉన్నది జానులిరినే' అంటూ తెలిపాడు దిలీప్. మేం ఎలాంటి తప్పు చేయలేదు. మనస్ఫూర్తిగా కలిసి ఉండాలని నిర్ణయించుకున్నాం. అందుకే పెళ్లి చేసుకోబోతున్నాం. త్వరలోనే మా పెళ్లి జరుగుతుంది. మా ఇంట్లో ఒప్పుకున్నారు. వాళ్ల ఇంట్లో కూడా ఒప్పుకున్నారు. మీరు మమ్మల్ని ఎంత ట్రోల్స్, మీమ్స్ చేసినా తట్టుకునే శక్తి మాకు ఉంది. మీ అందరి సపోర్ట్ మాకు ఉంటు-ందని కోరుకుంటున్నాను' అంటూ చెప్పుకొచ్చాడు దిలీప్. ఇంకేముంది ఈ వీడియో క్షణాల్లోనే వైరల్ అయిపోతోంది. ఫోక్ ఇండస్ట్రీలో జానులిరి ఎంత ఫేమస్సో.. దిలీప్ కూడా అంతే ఫేమస్. డ్యాన్సర్ గా జానులిరి, సింగర్ గా దిలీప్ చాలా ఫేమస్. దిలీప్ ఛానెల్ లో జానులిరి కొన్ని ఫోక్ సాంగ్స్ కూడా చేసింది. అప్పటి నుంచే వీరిద్దరి మధ్య పరిచయం పెరిగి ప్రేమగా మారిందని తెలుస్తోంది. రీసెంట్ గా దిలీప్ ఓ సంచలన పోస్టు పెట్టాడు. అతను ఓ అమ్మాయితో క్లోజ్ గా ఉన్న పిక్ పోస్టు చేశాడు. కానీ అందులో ఆమె ముఖం కనిపించలేదు. అయితే ఆమె జానులిరినే అని అందరూ కనిపెట్టేశారు. అప్పటి నుంచే ఈ రూమర్లు ఎక్కువయ్యాయి. మొత్తానికి వీరిద్దరూ ఒక్కటి అవుతుండటం పెద్ద సంచలనమే రేపుతోంది.




# మరోమారు జోడీ కట్టబోతున్న రష్మిక, విజయ్



ఆన్‌స్క్రీన్‌పై కొన్ని జోడీలకు ప్రత్యేకమైన ఫ్యాన్స్ ఉంటారు. అలాంటి ఓ జోడీనే విజయ్ దేవరకొండ- రష్మికలదని చెప్పవచ్చు. వీరిద్దరూ కలిసి వెండితెరపై రెండుసార్లు సందడి చేశారు. వీరిద్దరూ కలిసి 'గీత గోవిందం'లో నటించి మంచి ఆన్‌స్క్రీన్ పెయిర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సినిమా సూపర్ హిట్‌గా నిలిచింది. దీని తర్వాత 'డియర్ కామ్రేడ్'తో అలరించారు. ఈ చిత్రం కమర్షియల్‌గా హిట్ కాకపోయినప్పటికీ యూత్‌కు బాగా కనెక్ట్ అయింది. కెరీర్‌లో ఎన్ని సినిమాలు చేసినా ఈ చిత్రం వారికెంతో ప్రత్యేకమని గతంలో విజయ్, రష్మిక ఇద్దరూ వెల్లడించారు.ఇప్పుడు ఈ జోడీ మరోసారి ప్రేక్షకులను పలకరించనున్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా మైత్రీ మూవీస్ పెట్టిన ఓ పోస్ట్‌కు రష్మిక రి÷-లపై ఇవ్వడంతో ఆ వార్తలకు బలం చేకూరింది. విజయ్ దేవరకొండ ప్రస్తుతం 'కింగ్‌డమ్'తో బిజీగా ఉన్నారు. దీనితో పాటు ఆయన మరో చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో రూపొందనున్న ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ వచ్చే నెల నుంచి హైదరాబాద్‌లో చిత్రీకరణ ప్రారంభించుకోనుందని సమాచారం. ఇప్పుడీ చిత్రంలో విజయ్ సరసన రష్మిక నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై నిర్మాణసంస్థ ఓ పోస్ట్ పెట్టింది. వేచి చూద్దాం అని అర్థం వచ్చేలా ఉంది. దీనికి రష్మిక ఓకే..' అంటూ నవ్వుతున్న ఎమోజీలను పోస్ట్ చేశారు. దీంతో వీరిద్దరి జోడీ ఖరారైందని అభిమానులు భావిస్తున్నారు. ఇదే నిజమైతే ముచ్చటగా మూడోసారి ఈ జోడీని చూడొచ్చని సంబరపడుతున్నారు.

## ఆసియా కప్ టోర్నీ నిర్వహణ ప్రశ్నార్థకం?



పహల్గాం ఉగ్రదాడి వల్ల భారత్- పాకిస్థాన్ మధ్య క్రికెట్ సంబంధాలపై ఎఫెక్ట్ పడే అవకాశాలు కనిపిస్తు న్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది జరగాల్సిన 2025 ఆసియా కప్ టోర్నమెంట్ లో భారత్ పాల్గొనడంపై గందరగోళం నెలకొంది. ఒకవేళ భారత్ లేకపోతే టోర్నీకి ఆదరణే ఉండదు. స్పాన్సర్లు కూడా ఆసక్తి కనబర్చరు. అందుకే ప్రస్తుత పరిస్థితుల కారణంగా టోర్నీ వాయిదా పడే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది.'ఆసియా కప్? సెప్టెంబర్?లో జరగనుంది. ఈసారి టోర్నీకి ఆతిథ్య హక్కులు భారత్ వద్దే ఉన్నాయి. కానీ, టోర్నీని యూఏఈ లేదా శ్రీలంక వేదికగా నిర్వహించే ఛాన్స్ ఉంది. షెడ్యూల్ కూడా ప్రకటించాల్సి ఉంది. అయితే ప్రస్తుత పరిస్థితుల కారణంగా ఆసియా కప్ వాయిదా పడే అవకాశం ఉంది. భారత్- పాకిస్థాన్ మధ్య ఇప్పుడు సంబంధాలు సరిగ్గా లేవు. ఇలాంటి పరిస్థితుల్లో టోర్నీ నిర్వహించే అవకాశాలు చాలా తక్కువ' అని క్రికెట్ వర్గాలు తెలిపాయి. గతంలో ఎప్పుడూ లేనట్లుగా ఈసారి గ్రాండ్?గా నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నారు. టోర్నీలో 8 జట్లు టీ20 ఫార్మాట్?లో తలపడేలా ప్లాన్ చేశారు. కొత్తగా ఒమన్, హాంగ్ కాంగ్ ఆసియా కప్‌లో ఆడనున్నాయి. భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, హాంగ్?కాంగ్ జట్లు పోటీ పడనున్నాయి. 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించి మ్యాచ్?లు నిర్వహించేలా ప్లాన్ చేశారు. కానీ, ప్రస్తుత పరిస్థితుల వల్ల టోర్నీ నిర్వహణే ప్రశ్నార్థకంగా మారింది.భారత సీనియర్ పురుషుల జట్టు ఆగస్టులో బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. ఈ టూర్?లో బంగ్లాతో మూడు వన్డే, మూడు టీ20లు ఆడాల్సి ఉంది. అయితే బంగ్లాదేశ్ పర్యటనకు కూడా భారత్ వెళ్లే అవకాశం తక్కువేనని తెలుస్తోంది. ఐసీసీ క్యాలెండర్ ఇయర్‌లో బంగ్లాదేశ్‌తో సిరీస్? ఆడేందుకు వీలు ఉంది. కానీ, ఇది కొనసాగే అవకాశాలు కనిపించడం లేదు. భారత్‌కు సంబంధించిన రాష్ట్రాలపై ఆ దేశ నేత చేసిన కామెంట్స్? దీనికి కారణం' అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. కాగా, ఇరు దేశాల మధ్య భద్రతా కారణాల వల్ల గతంలోనే భారత్- పాక్ ద్వైపాక్షిక సిరీస్?లు రద్దయ్యాయి. ఈ రెండు జట్లు ప్రస్తుతం ఐసీసీ టోర్నీల్లోనే తలపడుతున్నాయి. అయితే ఈ విషయంలోనూ ఐసీసీ దృష్టిపెట్టాలని రీసెంట్?గా బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా పేర్కొన్నారు.

# చిరు సరసన మరోమారు నయనతార



### అనిల్ రావిపూడి చిత్రం కోసం ప్రయత్నాలు

చిరంజీవి, అనిల్ రావిపూడి కలయికలో వస్తున్న చిత్రంపై అనేకానేక ఊహాగానాలు వస్తున్నాయి. ఇందులో చిరుకు సరసన నయనతారను తీసుకుంటున్నట్లు వార్తలు వచ్చాయి. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించనున్న ఈ సినిమాని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే లాంఛనంగా ప్రారంభమైన ఈ చిత్రం ఇప్పుడు రెగ్యులర్ చిత్రీకరణకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే మిగిలిన ప్రధాన తారాగణాన్ని ఖరారు చేసే పనిలో చిత్రబృందం పడింది. ఇందులో చిరుకు జోడీగా ఇద్దరు కథానాయికలు కనిపించనున్నట్లు- ఇప్పటికే వార్తలొచ్చాయి. కాగా, అందులో ఓ నాయిక పాత్ర కోసం నటి నయనతారను తీసుకునేందుకు చిత్ర వర్గాలు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ విషయమై నయన్‌తో చర్చలు జరుగుతున్నట్లు తెలిసింది. అన్నీ అనుకున్నట్లు- జరిగితే ఇది చిరు - నయన్‌ల కాంబోలో హ్యాట్రిక్ సినిమా కానుంది. వీళ్లిద్దరూ గతంలో 'సైరా నరసింహారెడ్డి', 'గాడ్ ఫాదర్' సినిమాల్లో కలిసి సందడి చేశారు. ఇక ఈ చిత్రంలో మరో పాత్ర కోసం ఓ యువ నాయికను ఖరారు చేయనున్నారు. వినోదం, యాక్షన్, కుటుంబ అంశాలతో అల్లుకున్న కథతో రూపొందనున్న చిత్రమిది. చిరంజీవి దీంట్లో శివ శంకర వరప్రసాద్‌గా తన ఒరిజినల్ పేరుతో ఉన్న పాత్రలో కనిపించనున్నారు. హీరో వెంకటేశ్ ఓ ప్రత్యేక పాత్రలో సందడి చేయనున్నారు. దీనికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తున్నారు.

# ఉత్కంఠ పోరులో బెంగళూరు విజయం

- 2 పరుగుల తేడాతో చెన్నై ఓటమి
- రాణించిన కోహ్లీ, షెపర్డ్
- నేడు కోల్‌కతాతో రాజస్థాన్, పంజాబ్‌తో లక్నో 'ఢీ'



**బెంగళూరు, మే 3: ఐపీఎల్ 18వ సీజన్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ప్లేఆఫ్స్‌కు మరింత చేరువైంది. శనివారం చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు రెండు పరుగుల తేడాతో చెన్నై సూపర్ కింగ్స్‌పై ఉత్కంఠ విజయాన్ని నమోదు చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. కోహ్లీ (62), జాకబ్ బెతెల్ (55) అర్ధసెంచరీలతో రాణించగా.. ఆఖర్లో రొమారియో షెపర్డ్ (14 బంతుల్లోనే 53 నాటౌట్) విధ్వంసకర ఇన్నింగ్స్‌తో అలరించాడు. సీజన్‌లో షెపర్డ్‌దే ఫాసెస్ట్ హాఫ్ సెంచరీ కావడం విశేషం. చెన్నై బౌలర్లలో పతీరానా 3 వికెట్లు తీయగా.. నూర్ అహ్మద్, సామ్ కర్రన్ చెరొక వికెట్ పడగొట్టారు. అనంతరం ఛేదనకు దిగిన చెన్నై సూపర్ కింగ్స్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 211 పరుగులు చేసింది. ఆయుశ్ మత్రే (87) మెరుపు ఇన్నింగ్స్‌తో ఆకట్టుకోగా.. జడేజా (77 నాటౌట్) ఆఖరి వరకు ఉన్నా జట్టును గెలిపించలేకపోయాడు. బెంగళూరు బౌలర్లలో ఎన్గిడి మూడు వికెట్లు తీశాడు. నేడు జరగనున్న డబుల్ హెడర్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో కోల్‌కతాతో రాజస్థాన్, పంజాబ్‌తో లక్నో సూపర్ జెయింట్స్ తలపడనున్నాయి.**

# ప్లే ఆఫ్ రేసులో ఆ నాలుగు జట్లు!?

ఐపీఎల్ 2025 సీజన్ 18లో ఇప్పటి వరకు 51 మ్యాచ్‌లు జరిగాయి. అట్టడుగున ఉన్న జట్ల సంగతి పక్కనబెడితే మిగిలిన జట్లలో ప్లే ఆఫ్ ఎవరు చేరుతారనేది ఆసక్తి కల్గిస్తోంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ తరువాత ఇది మరింత రసవత్తరంగా మారింది. ఐపీఎల్ 2025 సీజన్ 18 ప్లే ఆఫ్ మ్యాచ్‌లు త్వరలో ప్రారంభం కానున్నాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ గుజరాత్ టైటాన్స్ మధ్య జరిగిన 51వ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ విజయంతో ప్లే ఆఫ్ రేసు ఆసక్తిగా మారింది. పది మ్యాచ్‌లు ఆడిన గుజరాత్ టైటాన్స్ 7 విజయాలతో ఏకంగా రెండో స్థానానికి చేరింది. మిగిలిన నాలుగు మ్యాచ్‌లలో ఒక్కటి గెలిస్తే చాలు గుజరాత్ ప్లే ఆఫ్‌కు చేరుతుంది. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఆడిన 10 మ్యాచ్‌లలో 6 పాయింట్లతో 9వ స్థానంలో ఉంది. మిగిలిన నాలుగు మ్యాచ్‌లు గెలిచినా 14 పాయింట్లు లభిస్తాయి. ప్లే ఆఫ్ అవకాశాలు ఈ జట్టుకు దాదాపుగా పోయినట్టే.

ముంబై ఇండియన్స్ 11 మ్యాచ్‌లలో 14 పాయింట్లు
గుజరాత్ టైటాన్స్ 10 మ్యాచ్‌లలో 14 పాయింట్లు
రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 10 మ్యాచ్‌లలో 14 పాయింట్లు
పంజాబ్ కింగ్స్ 10 మ్యాచ్‌లలో 13 పాయింట్లు
ఢిల్లీ కేపిటల్స్ జట్టు 10 మ్యాచ్‌లలో 12 పాయింట్లు
లక్నో సూపర్ జెయింట్స్ జట్టు 10 మ్యాచ్‌లలో 10 పాయింట్లు
కోల్‌కతా నైట్‌రైడర్స్ 10 మ్యాచ్‌లలో 9 పాయింట్లు
రాజస్థాన్ రాయల్స్ జట్టు 11 మ్యాచ్‌లలో 6 పాయింట్లు
సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు 10 మ్యాచ్‌లలో 6 పాయింట్లు
చెన్నై సూపర్ కింగ్స్ జట్టు 10 మ్యాచ్‌లలో 4 పాయింట్లు

ఇప్పటి వరకు ఉన్న పాయింట్ల లెక్కల ప్రకారం ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు మరో మ్యాచ్ గెలిస్తే చాలు ప్లే ఆఫ్ కు చేరిపోతాయి. ఇక పంజాబ్ కింగ్స్ లెవెన్ 3 పాయింట్లు, ఢిల్లీ కేపిటల్స్ 4 పాయింట్లు సాధించాల్సి ఉంటుంది. నాలుగో ప్లే ఆఫ్ స్థానం కోసం పంజాబ్ కింగ్స్ లెవెన్ వర్సెస్ఢిల్లీ కేపిటల్స్ మధ్య గట్టి పోటీ ఉండవచ్చు. ఈ రెండు జట్లలోనే ఒక జట్టుకు నాలుగో ప్లే ఆఫ్ స్థానం ఖాయం కానుంది.

# హైదరాబాద్ కి ఇంకా ఛాన్స్ ఉందా?

ఐపీఎల్ 2025లో సన్ రైజర్స్ హైదరాబాద్ 7వ ఓటమిని మూటగట్టుకుంది. తాజాగా గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచులోనూ ఓడిపోయి..ప్లే ఆఫ్స్ అవకాశాలు సంక్లిష్టం చేసుకుంది. ప్లే ఆఫ్స్ రేస్ నుంచి ఇప్పటికే చెన్నై, రాజస్థాన్ ఔటయ్యాయి. అయితే ఈ రేసులో సన్ రైజర్స్ వెనకంజలో ఉన్నప్పటికీ ఆరెంజ్ ఆర్మీ జర్నీ ఇంకా క్లోజ్ అవ్వలేదు. ఇప్పటికీ టాప్ 4లోనే నిలించేందుకు సన్ రైజర్స్ కు ఛాన్స్ ఉంది. ఎలాగో చూద్దాం. ఈ సీజన్ లో సన్ రైజర్స్ ఇప్పటి వరకు 10 మ్యాచులు ఆడింది. ఇందులో మూడు మ్యాచుల్లో నెగ్గింది. 7 మ్యాచులు ఓడిపోయింది. ప్రస్తుతం ఆరెంజ్ ఆర్మీ 6 పాయింట్లతో తొమ్మిదవ స్థానంలో కొనసాగుతోంది. దీంతో



సన్ రైజర్స్ ప్లే ఆఫ్స్ కు చేరడం ఎలాగోనని అభిమానులు లెక్కలేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎస్ఆర్ హెచ్ టాప్ 4లో నిలిచేందుకు 8 నుంచి 10శాతం అవకాశం ఉంది. సన్ రైజర్స్ ఈ సీజన్ లో ఇంకా 4 మ్యాచులు ఆడాల్సి ఉంది. టాప్ 4లో నిలవాలంటే ఇకపై అన్ని మ్యాచుల్లో కచ్చితంగా విజయం సాధించాల్సి ఉంది. అప్పుడే 7 విజయాలు 14 పాయింట్లతో టాప్ 4 రేసులో ఉంటుంది. గతంలో చాలా సార్లు 14 పాయింట్లతో పలు జట్లు ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించాయి. ఈ లెక్కన ఈసారి సన్ రైజర్స్ కూడా ఆ విధంగానే టాప్ లో నిలిచే అవకాశం ఉంది. అయితే సన్ రైజర్స్ నెట్ రన్ రేట్ ఘోరంగా ఉంది. అందుకే హైదరాబాద్ కు భారీ విజయాలు అవసరం ఉన్నాయి. మూడు కంటే ఎక్కువ జట్లు 14కు మించి ఎక్కువ పాయింట్లను సంపాదించకూడదు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609